




# విజయభాను








విశాఖపట్నం, శనివారం 18-07-2020 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 269 పేజీలు : 8 వెల : 1 రూపాయి


# అట్టడుగు వర్గాల సంక్షేమమే లక్ష్యం

## రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి మండలి 6వ సమావేశం

## ఇప్పటివరకు 1.02 కోట్ల మంది ఎస్సీ, ఎస్టీలకు లబ్ధి

## ఆసరా, చేయూత పథకాల ద్వారా మరింత లబ్ధి

## వచ్చే అంబేడ్కర్ జయంతి నాటికి విజయవాడలో పార్కు నిర్మాణం పూర్తి

## ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



అమరావతి: సీఎం క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి మండలి 6వ సమావేశం జరిగింది. దీనికి మంత్రులు పి.విశ్వరూప్, తానేటి వనిత, ధర్మాన కృష్ణదాసు, ఆదిమూలపు సురేష్, సీఎస్ నీలం సాహ్నీ సహా వివిధ శాఖల సీనియర్ అధికారులు హాజరయ్యారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక ఎస్సీ, ఎస్టీల కోసం చేసిన ఖర్చు వివరాలను అధికారులు సీఎంకు తెలియజేశారు. ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతి కోసం సీఎం ఎనలేని కృషి చేశారని మంత్రులు ప్రశంసించారు. రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా ఆయా వర్గాలకు మేలు చేకూర్చారు అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త పథకాల ద్వారా అట్టడుగు వర్గాల వారికి ఎనలేని మేలు జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రులు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.


ఎస్టీ, ఎస్సీల కోసం ఖర్చు చేసిన మొత్తం

2018-19లో ఎస్సీల కోసం రూ.8,903.44 కోట్లు ఖర్చు చేయగా.. ఎస్టీల కోసం రూ.2,902.61 కోట్లు ఖర్చు చేసినట్లు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. అలానే 2019-20లో ఎస్సీల కోసం రూ.11,205.41 కోట్లు ఖర్చు చేయగా.. ఎస్టీల కోసం రూ.3,669.42 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఈ ఏడాది (2020-21)కి సంబంధించి కొత్తగా అమలు చేయనున్న ఆసరా, చేయూత పథకాలతో కలిపి ఎస్సీల కోసం రూ.15,735 కోట్లు, ఎస్టీల కోసం రూ.5,177 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేసినట్లు వెల్లడించారు. ఇప్పటి వరకు 77,27,033 మంది ఎస్సీలకు, 24,55,286 మంది

తరువాయి 2లో..

# ఏ శక్తి మన భూమిని అంగుళం కూడా తీసుకోలేదు

## కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



లఢక్: ప్రపంచంలోని ఏ శక్తి కూడా మన భూమిని అంగుళమైనా తీసుకోలేదని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ బిపిన్ రావత్, ఆర్మీ చీఫ్ జనరల్ ఎంఎం నరవనేతో కలిసి సరిహద్దులోని లఢక్, లుకుంగ్ సైనిక స్థావరాలను శుక్రవారం ఆయన సందర్శించారు. అక్కడ విధుల్లో ఉన్న ఆర్మీ, ఐటీబీపీ సైనికులతో రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడారు. ఈ సందర్భంగా వారికి మిఠాయిలు పంపిణీ చేశారు. గల్వాన్ లోయ వద్ద చైనాతో జరిగిన ఘర్షణలో పాల్గొన్న సైనికులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం సైనికులనుద్దేశించి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడారు. పెట్రోల్ పాయింట్ 14 వద్ద భారత్, చైనా సైనికుల మధ్య ఏం జరిగిందో అందరికీ తెలుసునని, దేశ సరిహద్దును కాపాడే క్రమంలో కొందరు సైనికులు తమ ప్రాణాలను త్యాగం చేశారని ఆయన అన్నారు. వారి లేని లోటు పట్ల బాధగా ఉన్నదని, అయితే మిమల్ని ఇక్కడ కలుసుకోవడం సంతోషంగా ఉన్నదని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. గల్వాన్ లోయ వద్ద జరిగిన ఘర్షణలో అమరులైన భారత సైనికులకు నివాళి అర్పిస్తున్నట్లు తెలిపారు. సరిహద్దు వివాదాన్ని పరిష్కరించుకునేందుకు భారత్, చైనా మధ్య చర్చలు జరుగుతున్నాయని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. అయితే దీని వల్ల సమస్య ఎంత వరకు పరిష్కారమవుతుందన్నది తాను చెప్పలేనన్నారు. అనంతరం రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ శ్రీనగర్ చేరుకున్నారు.

. జమ్మూకశ్మీర్‌లోని సరిహద్దు ప్రాంతాలను ఆయన సందర్శించడంతో పాటు అక్కడి పరిస్థితులపై సైనిక అధికారులతో సమీక్షిస్తారని ఆర్మీ వర్గాలు వెల్లడించాయి.






# ఏపీలో 40 వేలు దాటిన కరోనా కేసులు

అమరావతి : ఏపీలో కరోనా విజృంభణ ఏ మాత్రం తగ్గడం లేదు. గత కొన్ని రోజులుగా రికార్డు స్థాయిలో రోజుకు రెండు వేలకుపైగా కేసులు నమోదవుతున్నాయి. దీంతో కేసుల సంఖ్య 40 వేలు దాటింది. గడిచిన 24 గంటల్లో 2602 కేసులు నమోదైనట్లు రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ తాజా బులెటిన్‌లో వెల్లడించింది. వీరిలో ఇతర రాష్ట్రాల్లోని వారు 8 మంది, ఇతర దేశాల నుంచి వచ్చిన వారు ఇద్దరు ఉన్నారు. దీంతో రాష్ట్రంలో నమోదైన మొత్తం కేసుల సంఖ్య 40,646కి చేరింది. మరోవైపు మరణాల సంఖ్య కూడా పెరుగుతోంది. గడిచిన 24 గంటల్లో 42 మంది కొవిడ్‌తో మృత్యువాత పడ్డారు. దీంతో రాష్ట్రంలో మొత్తం మృతుల సంఖ్య 534కి చేరింది.

రాష్ట్రంలో ఇప్పటి వరకూ 20298 మంది డిశ్చార్జి కాగా.. 19,814 మంది చికిత్స పొందుతున్నారు.

# చంద్రబాబు హయాంలో ఇచ్చిందెంత?

## ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి




అమరావతి : విశాఖ పరవాడ ఫార్మాసిటీ కంపెనీలో జరిగిన ప్రమాదంపై చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తిప్పికొట్టారు. గ్యాస్‌లీక్ లాంటి అత్యంత అరుదైన ఘటనల్లో ప్రభుత్వం బాధ్యత తీసుకుని పెద్ద మొత్తంలో పరిహారం ఇస్తే, దాన్ని పరిహాసం చేసేలా మాట్లాడుతున్నారని విమర్శించారు. 'విశాఖలో రెండు రోజుల కిందటి ఫ్యాక్టరీ ప్రమాదంలో బాధితులకు కోటి రూపాయలు ఇవ్వాలని చంద్రబాబు డిమాండ్ చేస్తున్నారు. 13 నెలల కిందటి వరకూ చంద్రబాబే ముఖ్యమంత్రిగా ఉన్నారు. నగరంలో గ్యాస్‌పేలుడు సహా అనేక

తరువాయి 2లో..









### సెప్టెంబరు నాటికి

# కరోనాకు చికిత్స!

### ఆంటోనీ ఫౌచీ అంచనా

వాషింగ్టన్: కొవిడ్ చికిత్స కోసం యావత్ ప్రపంచం ఆశగా ఎదురుచూస్తున్న వేళ అమెరికాకు చెందిన ప్రముఖ వైద్య నిపుణుడు ఆంటోనీ ఫౌచీ తీపి కబురు చెప్పారు. సెప్టెంబరు మొదటి వారంలోగా కరోనా వైరస్ చికిత్స అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. 'మోనోక్లోనల్ యాంటీబాడీ'లతో చేస్తున్న క్లినికల్ ట్రయల్స్ ప్రయోగ ఫలితాలు సెప్టెంబరు నాటికి వచ్చే అవకాశం ఉందని అంచనా వేశారు. ఫేస్‌బుక్ వ్యవస్థాపకుడు మార్క్ జూకర్‌బర్గ్‌తో గురువారం జరిపిన సంభాషణలో ఆయన ఈ విషయాలు వెల్లడించారు.

మోనోక్లోనల్ యాంటీబాడీ అనేది ప్రయోగశాలలో ఉత్పత్తి చేసే ఒక ప్రోటీన్. అనారోగ్యం బారిన పడిన వారికి చికిత్స అందజేసేందుకు, ఆరోగ్యంగా ఉన్నవారిలో రోగనిరోధక శక్తిని పెంచేందుకు వీటిని ఉపయోగిస్తారు. అంటువ్యాధుల నిపుణుడైన ఆంటోనీ ఫౌచీ కరోనా చికిత్సకు వీటిని 'కచ్చితమైన తూటాలు'గా అభివర్ణించారు. వైరస్ బారిన పడ్డవారిలో ఏర్పడ్డ యాంటీబాడీల

తరువాయి 2లో..










# ఆరోగ్య కార్యకర్తల సందర్శన సంతృప్తికరం

శ్రీకాకుళం : జిల్లాలో కరోనా వ్యాప్తి నివారణలో భాగంగా ప్రతి వారం ఆరోగ్య కార్యకర్తలు సందర్శన సంతృప్తికరంగా ఉందని ప్రజలు తెలిపారు. జిల్లాలో సప్త వార సప్త వర్ణ ప్రక్రియ స్టిక్కర్ల అతికింపులో భాగంగా పట్టణ కోవిడ్ ప్రత్యేక అధికారి టివివి ప్రసాద్ నేతృత్వంలోని బృందం శుక్ర వారం బొందిలిపురంలో పర్యటించి వివరాలు సేకరించారు. సప్త వార సప్త వర్ణ ప్రక్రియలో భాగంగా ఆరోగ్య కార్యకర్తలు ప్రతి వారం ఇంటింటికి సందర్శించి ఇంట్లోవారి వివరాలు సేకరించడం శుభసూచకమని బొందిలిపురం వాసి పోలాకి హేమంత్ కుమార్ అన్నారు. కరోనా వైరస్ కు దూరంగా ఉండే సూచనలు, శుభ్రత పాటించే విధానం తెలియజేస్తూ అవగాహన కలిగిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి భౌతిక దూరం పాటించాలని, మాస్కులు ధరించాలని, చేతులు సబ్బుతోగాని, శానిటైజర్ తో గాని తరచూ శుభ్రపరచుకోవాలని అవగాహన కలిగించడం వలన వ్యాధులకు దూరంగా ఉండవచ్చని చెప్పారు. పట్టణ కోవిడ్ ప్రత్యేక అధికారి టివివి ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో సప్త వారాలు %--% సప్త వర్ణాల స్టిక్కర్లను అతికిస్తున్నట్లు సర్వేలో ప్రతి ఇంటికి తెలిపారు. జిల్లాలో ప్రత్యేకంగా ఈ ప్రక్రియను జిల్లా కలెక్ట్ జె నివాస్ చేపట్టారని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఆరోగ్య కార్యకర్తలు ప్రతి వారం విధిగా ప్రతి ఇంటిని సందర్శించుటకు నిదర్శనంగా ఇంద్రధనస్సు రంగులలో వారానికి ఒక రంగు (వర్ణం) స్టిక్కర్ చొప్పున తయారు చేయించారని చెప్పారు. ఏడు (సప్త) వారాలకు దీనిని రూపకల్పన చేసారని పేర్కొన్నారు. ఇంద్ర ధనస్సు రంగులు విబిగియర్ (VIBGYOR ) వాయిలెట్ (violet), ఇండిగో (Indigo), నీలం (Blue), పచ్చ (Green), పసుపు (Yellow), ఆరెంజ్ (Orange), ఎరుపు (Red) రంగుల స్టిక్కర్లను రూపొందించారు. సోమ వారం నుండి ఆది వారం వరకు ఒక వారంగా పరిగణిస్తూ మొదటి వారం సందర్శించే కార్యకర్తలు వాయిలెట్ రంగు స్టిక్కర్లను ప్రతి ఇంటికి అతికిస్తారని ఇందులో భాగంగా సోమవారం వాయిలెట్ రంగులో స్టిక్కర్ అతికించడం జరిగిందన్నారు. ఏ.ఎన్.ఎం లేదా ఆశా కార్యకర్త కరోనా లక్షణాలు గుర్తించుటకు ఈ ఇంటిని సందర్శించడం జరిగిందనే సమాచారం స్టిక్కర్ పై ఉంటుందని పేర్కొన్నారు. రెండవ వారం సందర్శించి ఇండిగో రంగు స్టిక్కర్ ను, మూడవ వారం నీలం, నాలుగవ వారం పచ్చ, ఐదవ వారం పసుపు, ఆరవ వారం ఆరెంజ్, ఏడవ వారం ఎరుపు రంగు స్టిక్కర్లను అతికిస్తారు. ప్రతి ఇంటికి వెళ్ళి వారి వివరాలు తీసుకోవడమే కాకుండా కరోనా సమాచారం అందించి తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేస్తారని చెప్పారు. మాస్కులు ధరించడం, సబ్బుతో లేదా శానిటైజర్ తో తరచూ చేతులు శుభ్రపరచుకోవడం, భౌతిక దూరం పాటించడం, ముఖంపై చేతులు పెట్టకుండా అవగాహన కల్పించడం జరుగుతోందని అన్నారు. ఇంటింటా ఫీవర్ సర్వేలో భాగంగా ఏ.ఎన్.ఎం, ఆశా కార్యకర్త ప్రతి ఇంటికి వెళ్ళి సర్వే చేయడం జరుగుతోందని, ఇంటిలో కరోనా లక్షణాలతో ఉన్నవారి వివరాలు, వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారి వివరాలు, 60 సంవత్సరాలకు పైబడి ఉన్న వారి వివరాలు సేకరించడం జరుగుతోందని వివరించారు.

కోవిడ్ వైద్య అధికారి డా.సుజాత, ఏ.ఎన్.ఎం, గ్రామ సచివాలయం పరిపాలన కార్యదర్శి, సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఐదు సంవత్సరాలలోపు పిల్లల ఆధార్ కార్డులు పంపిణీ



గాజువాక: పెద్ద గంట్యాడ మండలం 76 వార్డు పరిధి స్వతంత్ర నగర్ గ్రామంలో ఇటీవల జరిగిన ఆధార్ నమోదు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చిన్న పిల్లల ఆధార్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. వైకాపా శ్రేణుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఎస్సీ ఎస్టీ ప్రధాన కార్యదర్శి మర్డు పూడి పరదేశి, 76 వార్డు వై ఎస్ ఆర్ సి పి కార్పొరేటర్ అభ్యర్థి దొడ్డి రమణ పాల్గొని వారి చేతుల మీదుగా చిన్న పిల్లల ఆధార్ కార్డులను వారి తల్లిదండ్రులకు అందజేశారు. అనంతరం దొడ్డి రమణ మాట్లాడుతూ 5 సంవత్సరాల లోపు పిల్లలకు ఆధార్ కార్డు చాలా ముఖ్యమని పిల్లల భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకొని ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని రాబోయే రోజుల్లో ఆధార్ చాలా ముఖ్యమైనదని అన్నారు. ఐదు సంవత్సరాలు దాటిన తర్వాత స్కూల్లో చేర్పించాలన్నా, ప్రభుత్వ పథకాలు అమలు జరగాలన్నా ఈ ఆధార్ కార్డు చాలా అవసరమని అన్నారు.

తల్లిదండ్రులు కోరిక మేరకు ఈ ఆధార్ నమోదు కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాటికొండ అచ్యుత్ ,పిట్టరెడ్డి,అంగన్వాడీ టీచర్ కుంతి, అండి బోయిన సన్నీ ,వారా చైతన్య,శివ, బాబురావు, మురళి, ప్రసాద్ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.


## టీడీపీ ఆధ్వర్యంలో ఆనంద గజపతిరాజు 70వ జయంతి



భీమునిపట్నం : విజయనగరం సంస్థానదీసుల వారసుడు, విద్యావేత్త, మాజీమంత్రి వర్యులు స్వర్గీయ పూసపాటి ఆనంద గజపతి రాజు 70వ జయంతిని భీమిలి శాఖ ఆదర్శ హిందీ ప్రేమి మండలి చైర్మన్ కె.ఎస్.ఆర్.కృష్ణారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆదర్శ హిందీ ప్రేమిమండలి గౌరవ అధ్యక్షు భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షుడు గంటా నూకరాజు ఆనంద గజపతిరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం గంటా నూకరాజు మాట్లాడుతూ. 1983వ సంవత్సరంలో టీడీపీ నుండి బీమిలి శాసన సభ్యులుగా గెలిచి విద్యాశాఖ మంత్రిగా నియమించిన తరువాత భీమిలి నియోజక వర్గానికి ప్రత్యేకమైన గుర్తింపు తీసుకొని వచ్చారని అన్నారు ఆదర్శ హిందీ ప్రేమమండలి ఆధ్వర్యంలో నిర్వహించిన పరిచయ, ప్రాధమిక, మాధ్యమిక, రాష్ట్ర పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులకు గంటా నూకరాజు సర్టిఫికెట్ లను పంపిణీ చేసారు. ఆదర్శ హిందీ ప్రేమిమండలి అధ్యక్షుడు

కె ఎస్.ఆర్. కృష్ణారావు మాట్లాడుతూ.పూసపాటి వంశీయుల యొక్క ఉదార స్వాభావం వలనే ఈరోజు భీమిలి ఇంత అభివృద్ధి చెందిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాసరపు నాగరాజు, కాసరపు ఎల్లాజి, చిలకా నర్సింగరావు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా జనసేనాపార్టీ ముందుకు పోతుంది



గాజువాక : పర్యటనలకే పరిమితం కాకుండా ప్రజా సమస్యల పరిస్కారేమే ప్రధాన ద్యేయంగా జనసేనాపార్టీ ముందుకు పోతుందని జీవీఎంసీ 65వ జనసేన, బిజెపి బలపర్చిన ఉమ్మడి కార్పొరేటర్ అభ్యర్థి రెయ్యి రత్నం పేర్కొన్నారు. శుక్రవారం 65వ వార్డులో జీవీఎంసీ సిబ్బంది సహకారంతో స్మశానవాటిక శుభ్రం చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రెయ్యి రత్నం మాట్లాడుతూ గాజువాక నియోజకవర్గం 65 వ వార్డులో ఉన్న స్మశాన వాటిక బి.సి రోడ్డు పరిసర ప్రాంత ప్రజలందరికీ దహన కార్యక్రమాలకు అవసరమైనటువంటి స్మశాన వాటిక పరిశుభ్రంగా లేకపోవడం వలన స్మశానవాటికలో దహణసంస్కారాలకు వస్తున్న వారు ఇబ్బందులకు లోనవుతున్నారని, ఈ విషయాన్ని తమ దృష్టికి తేవడంతో జీవీఎంసీ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లామన్నారు. జోన్-5 శానిటరీ సూపర్వైజర్ (ఎస్ ఎస్) కంప్లైంట్ చేయడంతో వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్ అప్పారావు పారిశుద్ధ కార్మికులను ఏర్పాటు చేసి జేసీబీ ద్వారా స్మశాన వాటికను మొత్తాన్ని ఈ రోజు శుభ్రం చెయ్యడం జరిగిందన్నారు. ఎక్కడ సమస్య ఉంది అంటే విషయం తెలియగానే దానిని పరిష్కరించే దిశగా ఎప్పుడూ మా జనసేన పార్టీ ముందుంటుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో జనసేనాపార్టీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భూముల విలువ రేషనలైజేషన్ చేయాలి



శ్రీకాకుళం : భూముల విలువను రేషనలైజేషన్ చేయాలని రైతు భరోసా, రెవిన్యూ జాయింట్ కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు. భూముల విలువ రేషనలైజేషన్ కమిటి సమావేశం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన శుక్ర వారం జరిగింది. భూముల విలువలు ఏ విధంగా ఉన్నాయి, వాటి రేషనలైజేషన్ ప్రాతిపదికన నివేదిక సమర్పించాలని ఆయన పేర్కొన్నారు. తదనుగుణంగా ప్రభుత్వం భూముల విలువను రేషనలైజేషన్ చేస్తుందని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా రిజిస్ట్రార్ ఆర్.సత్యనారాయణ, సబ్ రిజిస్ట్రార్ లు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే ప్రైవేటీకరణను వెంటనే విరమించుకోవాలి

**- సీటు జిల్లా కార్యదర్శి గనిశెట్టి సత్యనారాయణ**




లంకెలపాలెం: రైల్వే ప్రైవేటీకరణను బిజెపి ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి గని శెట్టి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం తాడి రైల్వే స్టేషన్ వద్ద నిర్వహించిన ధర్నాను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. దేశంలో 167 సంవత్సరాల చరిత్ర కలిగి, ప్రపంచంలోనే అతిపెద్ద రైల్వే ను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టడం దుర్మార్గమైన చర్య అన్నారు. ప్రజల సంపదతో నిర్మించిన రైల్వేలను మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు కట్టబెట్టడం సరైనది కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైల్వే ప్రైవేటీకరణను వెంటనే విరమించుకోవాలని లేనిపక్షంలో ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ ధర్నా లో సి ఐ టి యు నాయకులు కె పోతు నాయుడు, చిట్టిబాబు, కె అప్పలరాజు, ఎస్ వెంకట లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సును 60 సం॥లనుండి 57సం॥లకు తగ్గిస్తున్నారు అనే అసత్య ప్రచారం చేస్తున్న వారిని గుర్తించి తగు చర్యలు తీసుకోవలసిందిగా సిఐడి ఛీప్ సునీల్ కుమార్‌ను కలిసి విజ్ఞాపన పత్రం అందించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులు ఫెడరేషన్ ఛైర్మన్ వెంకట్రామిరెడ్డి**

**మొదటి పేజీ తరువాయి**

## అట్టడుగు వర్గాల సంక్షేమమే లక్ష్యం

ఎస్టీలకు లబ్ధి పొందగా.. మొత్తంగా 1,01,82,319 మందికి లబ్ధి చేకూరిందని అధికారుల సీఎం జగన్‌కు తెలిపారు.

మహిళా సాధికారిత కోసమే ఈ రెండు పథకాలు..

సమావేశంలో సీఎం జగన్ మాట్లాడుతూ.. 'మన ప్రభుత్వం వచ్చాక అనేక కొత్త సంక్షేమ కార్యక్రమాలను తీసుకు వచ్చాం. ఇప్పుడు జరుగుతున్న లబ్ధి అంతా ఆ పథకాల నుంచే. సమాజంలో అట్టడుగు స్థానంలో ఉన్న పేదవాళ్లకి ఎంత మేలు జరిగితే అంత మంచిది. ఆసరా, చేయూత పథకాలు ఈ ఏడాది కొత్తగా అమలు అవుతున్నాయి. దాంతో ఎస్సీ, ఎస్టీలకు పెడుతున్న ఖర్చు మరింతగా పెరుగుతుంది. వైయస్సార్ ఆసరా కింద కనీసం 25లక్షల మంది మహిళలకు లబ్ధి చేకూరింది. వైయస్సార్ చేయూత కింద దాదాపు 90 లక్షల మంది మహిళలకు లబ్ధి చేకూరింది. ఈ పథకాల ద్వారా మహిళల ఆర్థిక స్తోమత పెరుగుతుంది, జీవన ప్రమాణాలు పెరుగుతాయి. మహిళల స్వయం సాధికారితకు ఈ రెండు పథకాలు ఉపయోగపడతాయి. రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి అమూల్‌తో ఈనెల 21న అవగాహన ఒప్పందం కుదుర్చుకుంటున్నాం. ఈ రంగం ద్వారా మహిళలకు లబ్ధి చేకూర్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం' అని సీఎం జగన్ తెలిపారు.

వచ్చే అంబేడ్కర్ జయంతి నాటికి పార్కు నిర్మాణం పూర్తి

ఆయన మాట్లాడుతూ.. '2021 ఏప్రిల్ 14, అంబేడ్కర్ జయంతి నాటికి పార్కు నిర్మాణ లక్ష్యం నెరవేరాలి. అంబేడ్కర్ పార్కును వేగంగా పూర్తి చేయాలి. పార్కు పనులను రెండు విభాగాలుగా విభజించాలి. విగ్రహ నిర్మాణం, ల్యాండ్ స్కేపింగ్ పనులను రెండుగా విభజించాలి. 20 ఎకరాల్లో విజయవాడ నగరం నడిబొడ్డున ఆహ్లాదకర వాతావరణం ఏర్పడుతుంది. అద్భుతంగా, అందంగా, ఆహ్లాదంగా పార్కును తీర్చిదిద్దాలి. వచ్చే ఏప్రిల్ 14 నాటికి పార్కు పూర్తి కావాలని లక్ష్యంగా పెట్టుకోవాలి. మంత్రులు, అధికారులు ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఈ పార్కు నిర్మాణం చేయించాలి. విజయవాడ నగరానికి పార్కు తలమానికం కావాలి. మంత్రులు, అధికారులు సవాల్‌గా తీసుకుని అంబేడ్కర్ జయంతి నాటికి పూర్తయ్యేలా చూడాలి. వెంటనే సమావేశాలు ఏర్పాటు చేసుకుని కార్యాచరణ ప్రణాళిక తయారు చేసుకోవాలి' అని సీఎం జగన్ అధికారులకు సూచించారు. వీలైనంత కాంక్రీట్ నిర్మాణాలు తగ్గించి పచ్చదనానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. విజయవాడ బ్యూటీని పెంచేందుకు ఈ పార్కు చాలా ఉపయోగపడుతుందని సీఎం జగన్ అన్నారు.

## చంద్రబాబు హయాంలో ఇచ్చిందెంత?

పారిశ్రామిక ప్రమాదాలు ఆయన హయాంలో జరిగాయి. అప్పుడు బాధితులకు ఇచ్చింది ఎంత? పైగా ప్రమాదాలు సహజమేనంటూ చంద్రబాబు కామెంట్ చేయలేదా? అలాంటి ఆయన ఇలాంటి డిమాండ్లు చేయడాన్ని ఏమనాలో అర్థం కావడం లేదు' అంటూ ట్విటర్‌లో పేర్కొన్నారు. విశాఖ పరవాడ ఫార్మా సిటీ సాల్వెంట్ ఫాక్టరీ నిర్వహణ లోపంతోనే అగ్ని ప్రమాదం జరిగిందని నిపుణుల కమిటీ ప్రాథమికంగా నిర్ధారించింది. రియాక్టర్‌లో పరిమితికి మించి వాక్యూమ్ పెరగడం, రసాయన మిశ్రమాల్లో ఉష్ణోగ్రత పెరగడంతో ప్రమాదానికి దారితీసింది. ఈ దుర్ఘటనలో ఓ కార్మికుడు మృతిచెందడంతో పాటు మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదంలో మృతిచెందిన శ్రీనివాస్‌రావు కుటుంబానికి యజమాన్యం తరపున రూ. 35 లక్షలు, ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 15 లక్షల గాయపడిన వ్యక్తకి రూ. 20 లక్షల పరిహారాన్ని ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే.

## సెప్టెంబరు నాటికి కరోనాకు చికిత్స!

నుంచి వీటిని అభివృద్ధి చేస్తారు.

ప్రపంచవ్యాప్తంగా కరోనా కేసులు అంతకంతకూ పెరుగుతున్న ఈ తరుణంలో వైరస్ తీవ్రతను తగ్గించే ఔషధాల అవసరం చాలా ఉందని ఫౌచీ అభిప్రాయపడ్డారు. ఆస్పత్రిలో తప్పనిసరిగా చేరాల్సిన ముప్పు నుంచి తప్పించే చికిత్స అందుబాటులోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. లేదా లక్షణాల తీవ్రతనైనా తగ్గించే మందులు ఉండాలని అభిప్రాయపడ్డారు.

అమెరికాలో కరోనా వైరస్ విలయతాండవం చేస్తున్న ఈ తరుణంలో మరోసారి యావత్తు దేశం ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉందన్నారు. వైరస్ కట్టడికి సమయం కేటాయించాలని హితవు పలికారు. ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించాలన్న ఆలోచనలో వైరస్‌ను కట్టడి చేసే మార్గదర్శకాలను విస్మరించారని స్పష్టం చేశారు. ముఖ్యంగా యువత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గత కొన్ని రోజులుగా యువతలో పెరుగుతున్న వైరస్ కేసులను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు.

## దుర్గగుడి ఫ్లైఓవర్ ను ఆగష్టు 30 నాటికి అందుబాటులోకి తెస్తాం

- మాయ మాటలతో కాలయాపన చేసింది చంద్రబాబు..
- కేశినేని నాని ఇంట్లో తాగి పడుకున్న దద్దమ్మకు ఇప్పుడు అభివృద్ధి గుర్తుకు వచ్చిందా. ..
- దేవదాయ శాఖ మంత్రి వెలంపల్లి శ్రీనివాస రావు.



విజయవాడ: మాజీ సీఎం చంద్రబాబు నిర్లక్ష్యం వల్ల విజయవాడ లో ట్రాఫిక్ ఇబ్బందులు పెరిగాయి అని, 2.6కి.మి ఉన్న దుర్గగుడి ఫ్లై ఓవర్ ను కృష్ణా పుష్కరాలకు ప్రారంభం చేస్తామని చంద్రబాబు బీరాలు పలికారు, జగన్మోహన్ రెడ్డి సిఎం అయ్యాక బెంజిసర్కిల్, దుర్గగుడి ఫ్లై ఓవర్ల నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశించారని, ఆగష్టు 30 నాటికి దుర్గగుడి ఫ్లైఓవర్ ను అందుబాటులోకి తెస్తాం మంత్రి వెలంపల్లి శ్రీనివాస్‌రావు తెలిపారు. శుక్రవారం మంత్రి వెలంపల్లి నగరపాలక సంస్థ కమిషనర్ ప్రసన్న వెంకటేష్ మరియు నేషనల్ హైవే అథారిటీ అధికారులతో కలిసి దుర్గగుడి ఫ్లైఓవర్ పనులను పరిశీలించారు. తొలుత మంత్రి అధికారులతో కలిసి రథం సెంటర్ నుంచి భవానిపురం మీదుగా దుర్గగుడి ఫ్లై ఓవర్ పనులను పరిశీలించారు. దుర్గగుడి ఫ్లైఓవర్ ను ఆగష్టు15కి పూర్తి చేసి ఆగష్టు 30 నాటికి ప్రజలకు అందుబాటులోకి తెస్తాం అన్నారు. కేశినేని నాని, గద్దె రామ్మోహన్, ఇతర నాయకులు విజయవాడ అభివృద్ధి గురించి ఇప్పుడు మాట్లాడుతున్నారు.

ఐదేళ్లలో చంద్రబాబు చేత నిధులు ఇప్పించలేకపోయారు. ఎల్ అండ్ టి కంపెనీ ప్రతినిధులు తో చర్చలు అంటూ హడావుడి చేస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి యేడాదిలోనే అన్నీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఎంపిగా కేశినేని నాని విజయవాడ కు ఏం చేశారో చెప్పాలి అని డిమాండ్ చేశారు. ఇంట్లో తాగి పడుకున్న దద్దమ్మలు ఇప్పుడు మా గురించి మాట్లాడుతున్నారు. గత టిడిపి ప్రభుత్వం హయాంలో ప్రజా ధనాన్ని దోచుకున్న ఎవరినైనా చట్టం వదలదు అని హెచ్చరించారు. అచ్చెంనాయుడు కార్మికులు డబ్బును దోచుకున్నాడు కాబట్టే జైలుకెళ్లారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ అధికారులతో పాటునేషనల్ హైవే అథారిటీ అధికారులు పాల్గొన్నారు.

## ఏపీ ప్రభుత్వంపై హైకోర్టు ఆగ్రహం

అమరావతి: నిమ్మగడ్డ రమేష్ కుమార్ దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్‌పై శుక్రవారం ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది. హైకోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో మూడు సార్లు విచారణ జరిగినా సుప్రీంకోర్టు స్టే ఇవ్వలేదని రమేశ్ కుమార్ తరఫు న్యాయవాది అశ్వనీకుమార్ న్యాయస్థానం దృష్టికి తెచ్చారు. అయినా.. రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు తీర్పును అమలు చేయలేదని వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తీరుపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. గవర్నర్‌ను కలిసి వినతిపత్రం అందజేయాలని రమేశ్‌కుమార్‌కు సూచించింది. హైకోర్టు తీర్పును అమలు చేయాలని గవర్నర్‌ను కోరాలని ఆదేశించింది. గవర్నర్‌ను కలిసేందుకు ఇప్పటికే సమయం కోరామని రమేష్ కుమార్ తరపు న్యాయవాది తెలిపారు. హైకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ను నియమించే అధికారం గవర్నర్‌కు ఉందని ఈ సందర్భంగా ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈకేసుకు సంబంధించి కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను వచ్చే శుక్రవారానికి వాయిదా వేసింది.

# 73వార్డులో సామాజిక భవనం ప్రారంభం



గాజువాక : జీవీఎంసీ 73 వ వార్డులో సుమారు 14 లక్షల రూపాయల ప్రభుత్వ నిధులతో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ ని ప గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి ప్రారంభించారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే నాగిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని అని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన హామీలను నవరత్న పథకాల ద్వారా పూర్తి చేస్తారని, ఇప్పటికే90శాతం పూర్తి అయ్యాయని అన్నారు. తాను ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తి చేస్తానని, ప్రతి వార్డును స్థానికి ప్రజల కోరిక మేరకు అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేస్తున్నానని, అవి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులు ను కోరినట్లు తెలిపారు. వార్డ్ వైకాపా అభ్యర్థి భూపతి రాజు సుజాత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గాజువాక వైసీపీ ఇన్ చార్జ్ తిప్పల దేవన్ రెడ్డి, జీవీఎంసీ జోన్-5 జోనల్ కమిషనర్ శ్రీధర్ జీవీఎంసీ ఇ.ఇ. వేణుగోపాలరావు, రాజాన రామారావు, కర్రి పెంటా రావు, భూపతిరాజు శ్రీనివాస్ రాజు, జాగారపు శ్రీను, బోట్ట సత్తిబాబు, ఎన్. రామారావు, కృష్ణమూర్తి, రమణ నాయక్, పిల్లా సూర్యకుమారి, సంతోషి, గుంటూరు మంజు, సత్యనారాయణ చౌదరి, ప్రసన్న, కె.అప్పారావు రెడ్డి, మహమ్మద్ ఇమ్రాన్ గ్రామ మహిళలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వీఎంఆర్డీఏ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నేషనల్ హిస్టరీ పార్క్, మ్యూజియం, రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ కొరకు లోగో రూపకల్పన పోటీలు

విశాఖపట్నం : భారత దేశములోనే మొట్టమొదటి అయిన నేచురల్ హిస్టరీ పార్క్ మ్యూజియం-రీసెర్చ్ ఇన్టిట్యూట్ నిర్మాణం కొరకు రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రివర్యులు జగన్ మోహన్ రెడ్డి రూ : 88 కోట్లు నిధుల కేటయింపుతో డిసెంబర్ 28,2019న శంకుస్థాపన చేయడం జరిగింది. అంతర జాతీయ స్థాయి ప్రమాణాలు కలిగినటువంటి ఈ ప్రాజెక్ట్ విశాఖ మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, ఈ ప్రాజెక్ట్ లో భాగంగా ప్రాజెక్ట్ కు సరిపోయేలా ఒక లోగో రూపొందించుట జరుగుతున్నదని వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ పి.కోటేశ్వరరావు ఐఏఎస్ తెలియజేశారు. అందుకోసం పోటీలు నిర్వహిస్తున్నామని, సృజనాత్మకతతో, అర్థవంతంగా లోగో ఆకట్టుకునేలా రూపొందించగలిగే ఔత్సాహికులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తు కోరుతున్నామన్నార . ఈలోగో ను డిజిటల్ రూపం లో గాని డ్రాయింగ్ రూపం లో గాని ప్రదర్శించవొచ్చని స్పష్టం చేశారు. పోటీలలో పాల్గొనేందుకఔత్సాహికులు తమ దరఖాస్తును www.vmrda .gov.in వెబ్‌సైట్‌నుంచి పంపగలరని, ఈ పోటీలలో విజేతలకు మొదటి బహుమతి గా రూ: 50,000/-, రెండోవా బహుమతి గా రూ 25,000/-అందజేయటం జరుగు తుందని తెలిపారు. పూర్తి వివరాలకు ఈ ఫోన్ 9866076922 నెంబర్ లకు సంప్రదించగలరని అన్నారు.

# కోవిడ్- 19 నియంత్రణకు వ్యాపార సంస్థలు సహకరించాలి



విశాఖ సిటీ: కోవి డ్ నియంత్రణ చర్యల్లో భాగంగా శుక్రవారం స్థానిక ప్రభుత్వ అతిథి గృహంలో విశాఖ మర్చంట్స్ అసోసియేషన్ మరియు వర్తక సంఘం ప్రతినిధులు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిశారు. కరోనా విస్తృతంగా వ్యాపిస్తున్న నేపథ్యంలో నగరంలో షాపులను ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు తెరచి ఉంచడం జరుగు తుందని, మధ్యాహ్నం నుండి లాక్ డౌన్ పాటించడం జరుగుతుందని తెలిపారు. మిగిలిన వ్యాపార సంస్థలు కూడా సహకరించాల్సిందిగా కోరుతున్నట్లు మంత్రికి విన్నవించారు. విశాఖ మర్చంట్ అసోసియేషన్, వర్తక సంఘం ప్రెసిడెంటు రొంగలి జగన్నాథం, సభ్యులు జగదీష్ ,రమేష్, చక్రధర్, గోవిందు తదితరులు మంత్రిని కలిసి వినతపత్రం ను అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కరోనా పట్ల అవగాహన కల్గి ఉండాలి

### -ఏసీపీ టేకు మోహనరావు



ములగాడ: ప్రతీ ఒక్కరూ కరోనా పట్ల అవగాహన కల్గి ఉండాలని, శుభ్రత తో పాటు భౌతికదూరం పాటిస్తూ, నోటికి మాస్క్ ధరిస్తే కరోనా బారినుంచి తప్పించుకోగలమని హార్బర్ సబ్ డివిజన్ ఏసీపీ మోహనరావు పేర్కొన్నారు. శుక్రవారం మల్కాపురం పోలీస్టేషన్ ఆవరణలో మల్కాపురం పోలీసులు ఆధ్వర్యంలో పారిశ్రామికప్రాంతం 40,58,59,60,61,62,63,వార్డులకు చెందిన సచివాలయం కార్యదర్శులు, వాలంటీర్లకు కరోనా నిర్మూలన పై ఆ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏసీపీ టేకు మోహనరావు పాల్గొని మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది కారోన పట్ల అవగాహన కల్గి ఉండాలని అన్నారు. నిత్యం ప్రజలతో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్న సిబ్బంది కారోన పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ముఖ్యంగా పింఛన్లు పంపిణీ చేస్తున్న సిబ్బంది,ఇంటింటికి తిరిగే వాలంటీర్లు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. స్టేషన్ పరిధిలో ఇప్పటికే కారోన వలన కంటోన్మెంట్ జోన్స్ ఎక్కువవుతున్న తరుణంలో ప్రజలకు కరోనా పట్ల అవగాహన పెంపొందించాలని, కరోనా నిర్మూలన కు దోహద పడాలని కోరారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తనతో పాటు తన కుటుంబానికి,చుట్టుపక్కల వారికి కారోన వచ్చే అవకాశం ఉందని హెచ్చరించారు. డాక్టర్ పద్మజ మాట్లాడుతూ నిత్యం విధుల్లో ఉన్న సిబ్బంది తరచు జాగ్రత్తలు పాటించాలని, ఆయుర్వేద చిట్కాలను పాటించాలని కోరారు. వేడినీటితో కొద్దిగా పసుపు,అల్లం,దాల్చినచెక్క పౌడర్ ను, నిమ్మరసం తీసుకోవాలని సూచించారు. మాస్కులను ధరించి, సానిటైజింగ్ చేసుకోవాలని, వార్డ్ ప్రజలకు అవగాహన కల్పిస్తూ వారిని అప్రమత్తం చెయ్యాలని కోరారు. లేకపోతే కరోనా బారిన పడి ప్రాణాలమీదకు తెచుకుంటున్నారని హెచ్చరించారు.

అలాగే ఎప్పటికప్పుడు పరిస్థితిని పరిశీలించి, సమాచారాన్ని అధికారులకు తెలపాలని, కరోనా బారిన పడినవారికి మనోధైర్యం నింపాలని కోరారు.

ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ, ఇతరులు పాటించే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బందితోపాటు,మల్కాపురం సి ఐ కూన దుర్గాప్రసాద్, ఎస్ ఐ సురేష్,పోలీస్ సిబ్బంది,స్పందన బాబూరావు, తదితరులు పాల్గొన్నారు.

## జివియంసి రెండవవార్డులో డ్రైనేజ్ పనులు ప్రారంభం

భీమునిపట్నం : జీవీఎంసీ రెండవ వార్డ్ లో పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు చొరవతో సిసి రోడ్లు మరియు డ్రైనేజీ లకు సంబంధించి నిధులు మంజూరు అవగా వాటి పనులకు సంబంధించి శుక్రవారం రెండో వార్డులోని కుమ్మరి పాలెం దగ్గర ఎల్లారమ్మ గుడి ప్రాంతంలో డ్రైనేజ్ పనులను వైసిపి నాయుకుడు శిల్లా కరుణాకర్ రెడ్డి పరిశీలించారు ఎన్నో ఏళ్ల నుండి డ్రైనేజీ లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నామని, నేటితో ఆ సమస్య తీరుతుందని, ప్రజలు అన్నారు. ఈ కార్యక్రమంలో చిప్పాడ వెంకటేష్, కళింగ రాజు, సరగడ నాగిరెడ్డి, జగన్నాథ ఎల్లాజీ, , డొప్ప శ్రీను, వియ్యపు కనకరాజు, వెంకటరమణ, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటిపీ ద్వారా రవాణా శాఖలో 18 సేవలు



కంచరపాలెం : ఇకపై రవాణా శాఖలో 18 సేవలకు సంబందించి బయోమెట్రిక్ బదులు ఓ. టి. పీ ద్వారా సేవలను అందజేయటం జరుగుతుంధని విశాఖ ఉప రవాణా కమీషనర్ రాజరత్నం శుక్రవారం సాయంత్రం ఒక ప్రకటనలో పెర్కొన్నారు . కరోనా వ్యాప్తిని అరికట్టేందుకు మార్పులు చేసినట్లు వెల్లడించారు.

వాహనదారులు వివిద రకరకాల పనుల కొరకు రవాణాశాఖ కార్యాలయానికివస్తున్నారని . బయోమెట్రిక్ వలన కొన్ని సేవల కొరకు తప్పనిసరి పరిస్థితుల్లో కార్యాలయానికి వస్తున్నారన్నారు .

అయితే, రవాణా శాఖ ఇప్పుడు సాఫ్ట్వేర్ లో కొన్ని మార్పులు చేసి ఓ. టీ. పి ద్వారా18 సేవలను ప్రజలకు అందుబాటులోనికి తీసుకొనిరావడం జరిగిందన్నారు.

అందులో బాగంగా వాహనం యొక్క మార్పు, ఎన్ .ఓ .సి రసీదు , చిరునామా మార్పు వాహనాల పునర్వ్యవస్థీకరణ, వాహనాల పునరుద్ధరణ, దొంగతనం సమాచారం, వాహనాల ఆపుదల,వాహనాల ఆపుదల ఉపసంహరణ, కొత్త పర్మిట్,పర్మిట్ రెన్యువల్,కొత్త ఆథరైజేషన్ రెన్యువల్,ఆథరైజేషన్ యొక్క రెన్యువల్,పర్మిట్ లో చిరునామా మార్పు,పర్మిట్ లో వాహనం మార్పు,స్వంత రాష్ట్రం లో రికమెండేషన్ లెటర్ ఇచ్చుట, రికమెండేషన్ లెటర్ లో చిరునామా మార్పు, రికమెండీషన్ లెటర్ రెన్యువల్,రికమెండేషన్ లెటర్ బదిలీ, పై సేవలను ఓ. టి. పి ద్వారా పొందవచ్చునన్నారు.

వాహనదారులు ఇంటి వద్ద నుండేwww.apitacitizen. epragathi.org లాగిన్ అయ్యి మీ ఆధార్ నెంబరుకు అనుసంధానమైన ఫోను నెంబరుకు వచ్చే ఓ.టి.పి ద్వారా పైన తెలిపిన సేవలను పొందాలని తెలియజేసారు.

## సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందాలి

### - వైకాపా 35వ వార్డు అభ్యర్ధి కనకా రెడ్డి



పూర్ణ మార్కెట్ : గ్రేటర్ విశాఖ 35వ వార్డు మన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సక్రమంగా అందుతున్నాయా లేదా అని రెండవ రోజయిన చిన్న దుర్గాలమ్మ గుడి జంక్షన్ వద్ద వున్నా ప్రజలకుగడపగడపకు వెళ్లి అడిగి తెలుసుకుంటున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ35వ వార్డు అధ్యక్షులు, కార్పొరేటర్ అభ్యర్థి అలుపనకనకరెడ్డి ఈయొక్క కార్యక్రమంలో వై ఎస్ ఆర్ సి పి వార్డు నాయకులు, ఏ ఆది విష్ణు రెడ్డి, ఎస్.కె యాసీన్, లండ త్రినాథ్, లండసుధా, నాగేష్, పెద్ద మూర్తి, మాలి బాబు, వినోద్, జి రమణ, శివ, నాయనకృష్ణారెడ్డి, రాజు, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు


**ఉత్తర రైల్వే**

**టెండరు ప్రకటన**

భారత రాష్ట్రపతి తరపున డిప్యూటీ సిఎస్‌టిఇ/సి-ఐ/ఎల్‌కెఓ, ఆఫీసు కాంప్లెక్స్, కనస్ట్రక్షన్ ఆర్గనైజేషన్, ఎన్ఆర్.చార్‌బాగ్ లక్నో వారు క్రింద పేర్కొన్న పని కొరకు బహిరంగ 'ఇ-టెండరు' కోరుచున్నారు.

| | | |
|---|---|---|
| 1. | పని పేరు మరియు ప్రదేశం | ఉత్తర రైల్వే యొక్క లక్నో డివిజన్ యొక్క ప్రతాప్‌ఘర్ జంక్షన్ స్టేషను వద్ద ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ వ్యవస్థ డిస్ట్రిబ్యూటెడ్ రకం)తో ఇండోర్ మరియు ఔట్‌డోర్ సిగ్నలింగ్ పనుల కల్పన మరియు ప్రతాప్‌ఘర్ జంక్షన్ స్టేషను యొక్క యార్డు రీ మోడలింగ్ పనితో సంబంధమున్న ప్రక్క స్టేషను సెక్షన్లతో బ్యాంకు వర్కింగ్ |
| 2. | పని పూర్తి కాలం | అంగీకార పత్రం అందిన తేదీ నుంచి 210 రోజులు |
| 3. | పని విలువ | రూ.10,31,83,692.72 (పది కోట్ల ముప్పై ఒక లక్ష ఎనభై మూడు వేల ఆరు వందల తొంభై రెండు రూపాయలు మరియు డెభైరెండు పైసలు మాత్రమే) |
| 4. | ధరావతు జమ | రూ.6,65,900/- (ఆరు లక్షల అరవై ఐదు వేల తొమ్మిది వందలు రూపాయలు మాత్రమే) |
| 5. | టెండరు సమర్పణ మరియు టెండరు తెరుచు తేదీ మరియు సమయం | టెండరు IREPS వెబ్‌సైటు అనగా www.ireps.gov.in లో 18.07.2020న 11.30గం.లలోగా అప్‌లోడ్ చేయగలరు. బిడ్డరు ఇ-టెండరులో పాల్గొనగలరు. ఇ-టెండరు 07.08.2020న 11:30 గంటలకు తెరవబడును. |
| 6. | వెబ్‌సైటు వివరాలు మరియు నోటీసు బోర్డుపై డాక్యుమెంట్ల వివరాలు | వివరణాత్మక ఇ-టెండరు ప్రకటన ఉత్తర రైల్వే వెబ్‌సైటు అనగా www.ireps.gov.in లో లభించును. పై టెండరు డాక్యుమెంట్లు IREPS వెబ్‌సైటు అనగా www.ireps.gov.in లో 18-07-2020 నుండి 07-08-2020వ తేదీ 11:30 గంటల వరకు లభించును. ఇ-టెండరులో పాల్గొనదలచు బిడ్డర్లుపై వెబ్‌సైట్‌లో ఎలక్ట్రానిక్ పద్ధతిన రిజిష్టర్ కావలెను. దీనికొరకు వారు ఐటి యాక్టు-2000 పరిధిలో సీసిఎ ద్వారా జారీ చేయబడిన క్లాస్ III డిజిటల్ సర్టిఫికెట్ (ఇప్పటికే పొంది ఉండనిచో) పొంది ఉండవలెను. పై టెండరుకు సంబంధించి అన్ని ఇతర నియమ నిబంధనలు టెండరు డాక్యుమెంట్‌లో ఇవ్వబడ్డాయి. వివరణ్మాక టెండరు ప్రకటన పై కార్యాలయపు ప్రకటన బోర్డులో కూడా చూడగలరు. |

టెండరు ప్రకటన నెం. 287-Sig/C- I/LKO/Tender/01/20 తేది 16-07-2020 1575/2020

వినియోగదారులకు చిరునవ్వుతో సేవలు


## వైయస్ జగన్‌ను కలిసిన అధీప్‌రాజ్



పరవాడ : తాడేపల్లి, అమరావతి లో ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్.జగన్మోన్ రెడ్డి ని పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ మర్యాద పూర్వకంగా కలిశారు.. అనంతరము అయన ఈ నియోజకవర్గము యొక్క అభివృద్ధి మరియు సంక్షేమ కార్య క్రమాలు పై చర్చించి మరియు పారిశ్రామిక ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని, తాడి గ్రామాన్ని తరలించేందుకు చర్యలు చేపట్టాలని ఈసందర్భంగా అయన కోరారు.

## క్లినికల్ ట్రయల్స్ ప్రారంభించిన భారత్ బయోటెక్

హైదరాబాద్: కరోనా వైరస్‌కు దేశీయంగా తొలి వేక్సిన్ తయారీలో ఫార్మా దిగ్గజం భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ మరో ముందడుగు వేసింది. తాము అభివృద్ధి చేస్తున్న కొవాగ్జిన్ టీకా మొదటిదశ క్లినికల్ ట్రయల్స్ ప్రారంభించినట్లు ప్రకటించింది. మొత్తం 375 మందితో దేశంలోని 12 ప్రాంతాల్లో తొలిదశ క్లినికల్ ట్రయల్స్‌ను ఈ నెల 15న ప్రారంభించినట్లు ప్రకటనలో వెల్లడించింది. దేశంలోని 12 ప్రాంతాల్లో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రి కూడా ఉంది. భారత వైద్య పరిశోధనా మండలి (ఐసీఎంఆర్), పుణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ(ఎన్ఐవీ) సహకారంతో భారత్‌బయోటెక్ కొవాగ్జిన్ టీకాను అభివృద్ధి చేస్తోంది. హైదరాబాద్‌లోని భారత్ బయోటెక్‌కు చెందిన బయోసేఫ్టీ లెవెల్ 3 ప్రయోగశాలలో టీకాను తయారు చేశారు. కొవాగ్జిన్ మొదటి, రెండో దశ క్లినికల్ ట్రయల్స్‌కు ఇప్పటికే భారత ఔషధ నియంత్రణ మండలి (డీసీజీఐ) అనుమతిచ్చింది.


**రక్షణ మంత్రిత్వ శాఖ**
**నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం**
**(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)**
**ఇ-టెండరు ప్రకటన**

కోటింగ్ నెం. **ఆర్‌పివైపి/పి1/19-20/121**

1. **ఎన్‌డి(వి) వద్ద ఎంవైయు విభాగము కొరకు నాలుగు జెట్టీ ఇఎల్‌ఎల్ క్రేన్ల కొరకు హైడ్రాలిక్ రైలు బ్రేకులు/ క్లాంపుల సరఫరా** మరియు ఏర్పాటు కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంటు ద్వారా డిజిటల్‌గా సీలు చేసిన టెండర్లు ఆహ్వానిస్తున్నారు.
2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు : **'WWW.DEFPROC.GOV.IN'** నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ఆఫ్‌లైను టెండరు డాక్యుమెంట్‌తో ధరావతు జమ నిమిత్తము **రూ.2,45,600/-**ల ఏదేని జాతీయబ్యాంకు నుంచి తీసిన డిమాండు డ్రాఫ్టును జతచేయవలెను.
3. ప్రి-బిడ్డు సమావేశం: **22 జూలై 2020న 1030 గం.లకు వైయు విభాగము** వద్ద బిడ్డర్లు తమ ప్రతినిధులను పంపగలరు. ప్రి-బిడ్డు సమావేశమునకు వ్రాతపూర్వకంగా అధికారికంగా ధృవీకరించబడిన ప్రతినిధులు సదరు తేది మరియు సమయమును సమావేశమునకు హాజరు కాగలరు.
4. పేర్కొనబడిన ఐటమ్ యొక్క టెండరింగుకు సంబంధించి ఏవేని సందేహాలున్నచో **MYP-ENCNDV@NAVY.GOV.IN** కు మెయిల్ చేయగలరు. మరియు సాంకేతిక విషయాలపై సందేహాలున్నచో వైయు విభాగమును **టెలిఫోన్ నెం : 0891-2816444** పై దయచేసి సంప్రదించగలరు.
5. సీలు చేసిన ఆఫ్‌లైను టెండర్లు **"MYP"** అని మార్క్ చేసిన నేవల్ డాక్‌యార్డు, విశాఖపట్నం, విజయనగరం గేటు వద్ద ఉన్న టెండరు బాక్సులో వేయగలరు. లేదా సదరు కార్యాలయానికి **08 ఆగస్టు 2020 (1830 గం.లు)** లోగా చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**davp 10702/11/0018/2021** **డిజిఎమ్ (ఆర్‌పి)**

**రక్షణ మంత్రిత్వ శాఖ**
**నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం**
**(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)**
**ఇ-టెండరు ప్రకటన**

కోటింగ్ నెం. **ఆర్‌పివైపి/ఎఎంసి/19-20/224**

1. **ఎన్‌డి(వి) వద్ద ఒక సంవత్సరకాలం పాటు ఎంవైయు విభాగం కొరకు 02 నెంలు. 1200 కిలోవాట్లు మరియు 1520 కిలోవాట్ల మొబైల్ ట్రైలర్ మౌంటెడ్ బ్యాటరీ ఛార్జర్ మరియు రెక్టిఫయర్లకై ఎఎంసిను** ఇ-ప్రొక్యూర్‌మెంటు ద్వారా డిజిటల్‌గా సీలు చేసిన టెండర్లు ఆహ్వానిస్తున్నారు.
2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు : **'WWW.DEFPROC.GOV.IN'** నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ఆఫ్‌లైను టెండరు డాక్యుమెంట్‌తో ధరావతు జమ నిమిత్తము **రూ.55,700/-**ల ఏదేని జాతీయబ్యాంకు నుంచి తీసిన డిమాండు డ్రాఫ్టును జతచేయవలెను.
3. ప్రి-బిడ్డు సమావేశం: **22 జూలై 2020న 1030 గం.లకు వైయు విభాగము** వద్ద బిడ్డర్లు తమ ప్రతినిధులను పంపగలరు. ప్రి-బిడ్డు సమావేశమునకు వ్రాతపూర్వకంగా అధికారికంగా ధృవీకరించబడిన ప్రతినిధులు సదరు తేది మరియు సమయమును సమావేశమునకు హాజరు కాగలరు.
4. పేర్కొనబడిన ఐటమ్ యొక్క టెండరింగుకు సంబంధించి ఏవేని సందేహాలున్నచో **MYP-ENCNDV@NAVY.GOV.IN** కు మెయిల్ చేయగలరు. మరియు సాంకేతిక విషయాలపై సందేహాలున్నచో వైయు విభాగమును **టెలిఫోన్ నెం : 0891-2816444** పై దయచేసి సంప్రదించగలరు.
5. సీలు చేసిన ఆఫ్‌లైను టెండర్లు **"MYP"** అని మార్క్ చేసిన నేవల్ డాక్‌యార్డు, విశాఖపట్నం, విజయనగరం గేటు వద్ద ఉన్న టెండరు బాక్సులో వేయగలరు. లేదా సదరు కార్యాలయానికి **08 ఆగస్టు 2020 (1830 గం.లు)** లోగా చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**davp 10702/11/0017/2021** **డిజిఎమ్ (ఆర్‌పి)**

**రక్షణ మంత్రిత్వ శాఖ**
**నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం**
**(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)**
**ఇ-టెండరు ప్రకటన**

కోటింగ్ నెం. **ఆర్‌పివైపి/పి1/19-20/265**

1. ఎన్‌డి(వి) వద్ద ఇఎల్‌ఇ విభాగము కొరకు పోర్టబుల్ సాఫ్ట్ స్టార్టర్ క్యాలిబ్రేషన్ కిట్ సమకూర్పు కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంటు ద్వారా సీలు చేసిన డిజిటల్ టెండర్లు ఆహ్వానిస్తున్నారు.
2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు : **'WWW.DEFPROC.GOV.IN'** నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ఆఫ్‌లైను టెండరు డాక్యుమెంట్‌తో ధరావతు జమ నిమిత్తము **రూ.48,300/-**ల ఏదేని జాతీయబ్యాంకు నుంచి తీసిన డిమాండు డ్రాఫ్టును జతచేయవలెను.
3. ప్రి-బిడ్డు సమావేశం: **23 జూలై 2020న 1030 గం.లకు ఇఎల్‌ఇ విభాగము** వద్ద బిడ్డర్లు తమ ప్రతినిధులను పంపగలరు. ప్రి-బిడ్డు సమావేశమునకు వ్రాతపూర్వకంగా అధికారికంగా ధృవీకరించబడిన ప్రతినిధులు సదరు తేది మరియు సమయమును సమావేశమునకు హాజరు కాగలరు.
4. పేర్కొనబడిన ఐటమ్ యొక్క టెండరింగుకు సంబంధించి ఏవేని సందేహాలున్నచో **MYP-ENCNDV@NAVY.GOV.IN** కు మెయిల్ చేయగలరు. మరియు సాంకేతిక విషయాలపై సందేహాలున్నచో ఇఎల్‌ఇ విభాగమును **టెలిఫోన్ నెం : 0891-2816607** పై దయచేసి సంప్రదించగలరు.
5. సీలు చేసిన ఆఫ్‌లైను టెండర్లు **"MYP"** అని మార్క్ చేసిన నేవల్ డాక్‌యార్డు, విశాఖపట్నం, విజయనగరం గేటు వద్ద ఉన్న టెండరు బాక్సులో వేయగలరు. లేదా సదరు కార్యాలయానికి **08 ఆగస్టు 2020 (1830 గం.లు)** లోగా చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**davp 10702/11/0016/2021** **డిజిఎమ్ (ఆర్‌పి)**

# విజయభాను సంపాదకీయం

## వ్యవసాయం -పర్యావరణ

వ్యవసాయం-పర్యావరణ యూనిట్‌గా స్థానిక సాంకేతిక పద్ధతులకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఆహార, పోషక వ్యవస్థల్లో నష్టాలను నివారించాలి. పంటల మార్పిడి, జీవ సేంద్రియ ఎరువులు, జీవ నియంత్రణ పద్ధతులు, పర్యావరణ వ్యవస్థతో ఇమిడ్చి, ఆధునికతను జోడించడం ద్వారా వ్యవసాయాన్ని సుస్థిరపరుచాలి. భూమి ఆరోగ్య పరిరక్షణ, నీటి సంరక్షణ, భూసారం పెంపొందింపు, నేల కోతను నివారించటం ద్వారా ఉత్పాదకతను పెంచడం దీర్ఘకాలిక లక్ష్యంగా ఎంచుకోవాలి. పర్యావరణ మార్పులను ఎదుర్కొనేందుకు కేవలం భారత్ అనుకుంటేనే కాదు, స్థానిక, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సమగ్ర కార్యాచరణ అవసరం. కోపెన్ హాగెన్ సదస్సులో నిర్ణయించినట్లుగా ఉద్గారాలను తగ్గించటం ద్వారా ఉష్ణోగ్రత పెరుగకుండా భారత్ కృషిచేయాలి. పర్యావరణ మార్పులకు అనుకూల విధానాలను రూపొందించుకుంటూనే, అభివృద్ధి చెందిన దేశాలు కార్బన్ ఉద్గారాల విడుదలకు మూల్యం చెల్లించేవిధంగా ఒత్తిడి తెస్తేనే పర్యావరణం పరిరక్షించబడుతుంది. పర్యావరణ మార్పులు వ్యవసాయంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఫలితంగా ఆహారభద్రతపై నీలినీడలు అలుముకున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న చర్యలు ఎంతో మేలు చేస్తున్నాయి. ఇప్పటికే యుద్ధ ప్రాతిపదికన హరితహారంతో మొక్కలు వనాల పెంపకం చేపట్టింది. అనావృష్టిని ఎదుర్కొనేందుకు చెరువుల పునరుద్ధరణ దాదా పు పూర్తయ్యింది. పంటల వైవిధ్యీకరణకు బాటలువేసింది. దీంతో పర్యావరణ మార్పులు విపరీతంగా చోటు చేసుకున్న ప్పటికీ, సాగును సజావు గా సాగించేందుకు సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేస్తున్నది. ఒక్క మాట లో చెప్పాలంటే, పర్యావరణ మార్పులను తట్టుకునేందుకు, తెలంగాణ ప్రభుత్వం ముందస్తుగానే తయారైందని తెలుస్తున్నది. వాతావరణ మార్పులతో అభివృద్ధి దేశాల్లో ఆహారధా న్యాల ఉత్పత్తి తరిగిపోతున్నది. మరో రెండు సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత పెరిగి తే దేశంలో ప్రధాన ఆహారపంట వరి ఉత్పాదకత హెక్టారుకు ఒక టన్ను తగ్గిపోనున్నది. 2050 నాటికీ ఒక్క డిగ్రీ ఉష్ణోగ్రత పెరిగినా, దేశంలో మరో ప్రధాన ఆహారపంట గోధుమ ఉత్పాదకత తగ్గిపోతుంది. సాగుకు అనుకూల భూమి తగ్గిపోనున్నది. ప్రస్తుతం సాగు చేస్తున్న పంటరకాలు సాగుకు పనికిరావు. ఏడాదికి ఒక్క మన దేశంలోనే దాదాపు 70 లక్షల టన్నుల మేర ఉత్పత్తి పడిపోనున్నది. దీనికితోడు ఆకస్మిక వరదలు, వర్షాల లేమి సంభవించనున్నాయి. 2009లో సంభవించిన అననుకూల వర్షాభావ పరిస్థితుల వల్ల, ఒక కోటి 50 లక్షల టన్నుల వరి, 40 లక్షల టన్నుల ఇతర ఉత్పత్తి పడిపోయింది. పర్యావరణ మార్పుల వల్ల, అసాధారణ పరిస్థితులు భారత వ్యవసాయంలో చోటుచేసుకుంటు న్నాయి. అసాధారణ వాతావరణ పరిస్థితులున్న దేశాల్లో భారత్ ప్రపంచంలోనే మూడో స్థానంలో ఉన్నది. ఒక్క 2015లోనే దేశంలో 15 రాష్ట్రాలు వీటి ప్రభావాన పడితే, దాదాపు 33 శాతం పంటల సాగు విస్తీర్ణం దెబ్బతిన్న ది. ఇరువై వేల కోట్ల రూపాయల పైనే రైతులు నష్టపోయారు. పంటల బీమా లాంటి పథకాలతో ఆదుకుంటే తప్ప, రైతు సాగులో నిలబడలేరని భారత హరితవిప్లవ పితామహులు స్వామినాథన్ గుర్తుచేయాల్సి వచ్చిం ది. ఇది దేశ ఆహారభద్రతకు ప్రత్యక్ష హెచ్చరిక. ఎంత త్వరగా పరిష్కారం వెతికితే, అంత త్వరగా దేశం, ఆహార భవిష్యత్తు భద్రంగా ఉంటుంది. తెలుగు రాష్ట్రాలకు మరిన్ని పర్యావరణ సవాళ్లు పొంచి ఉన్నట్లు ప్రపం చబ్యాంకు షాక్ వేవ్స్' నివేదిక తెలుపుతున్నది. పర్యావరణ మార్పుల ప్రభావాన్ని గత 25 ఏండ్లలో అధ్యయనంలో 14 శాతం ప్రజలు పేదరి కం నుంచి బయటపడితే, ఏడాదికి సరాసరిన 12 శాతం ప్రజలు మళ్లీ పేదరికంలోకి నెట్టివేయ బడుతున్నారు. ఎండల తీవ్రత, వర్షాల లేమి వల్ల, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గత 25 ఏండ్లలో 15 వేల మందికి పైగా పేదలు చనిపోయారు. ప్రపంచంలో సూడాన్ దేశం తర్వాత, అత్యధిక మరణాలు జరిగినయి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే. 2030 నాటికీ ఐదు శాతం మేర ఆహారధాన్యాల ఉత్పత్తి పడిపోతుంది. దీంతో పేదరికం పెరుగనున్నది. 2030 నాటికీ పేదరిక నిర్మూలన చర్యలు చేపట్టకపోతే, పేదరికం 30 శాతానికి చేరుకోనున్నది. కరువు, నీటికొరత, తద్వారా పంట నష్టాల వల్ల పంటల దిగుబడులు తగ్గి ఆహారకొరత పెరగనున్నదని నివేదిక తెలిపింది.

## కరోనాపై భయాందోళనలు అక్కర్లేదు : కేసీఆర్



హైదరాబాద్: కరోనా విషయంలో ప్రజలు భయాందోళనలకు గురి కావాల్సిన అవసరం లేదని, అదే సమయంలో అజాగ్రత్తగా ఉండటం కూడా మంచిది కాదని ముఖ్యమంత్రి కేసీఆర్ కోరారు. కోవిడ్ సోకిన వారు అధిక వ్యయం చేస్తూ ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. ఎంతమందికైనా సేవలు అందించేందుకు ప్రభుత్వ ఆస్పత్రులు, సిబ్బంది సంసిద్ధంగా ఉన్నారని సీఎం స్పష్టం చేశారు. కరోనా కట్టడిపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ సగటుతో పోలిస్తే తెలంగాణలో మరణాలు తక్కువ అని అన్నారు. రికవరీ రేటు 67 శాతం ఉన్నందువల్ల ఎవ్వరూ భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రస్తుతం ఆస్పత్రుల్లో 3,692 మంది చికిత్స పొందుతున్నారని చెప్పారు. తీవ్రమైన జబ్బులున్న 200 మంది తప్ప మిగతావారు కోలుకుంటున్నారని సీఎం తెలిపారు. లక్షణాలు లేని 9,636 మంది హోం క్వారంటైన్‌లో ఉన్నారన్నారు. " కరోనాతో సహజీవనం చేయక తప్పని పరిస్థితి వచ్చింది. ప్రజలు వీలైనంత వరకు ఇళ్లలోనే ఉండాలి. గాంధీ, టిమ్స్‌లో 3 వేల బెడ్లు ఆక్సిజన్ సౌకర్యంతో సిద్ధం చేశాం. రాష్ట్రవ్యాప్తంగా ఆక్సిజన్ సౌకర్యం కలిగిన 5 వేల బెడ్లు సిద్ధం చేశాం" అని కేసీఆర్ అన్నారు. కరోనా వ్యాప్తి నివారణ చర్యల కోసం బడ్జెట్‌కు అదనంగా రూ.100 కోట్లు కేటాయించినట్లు కేసీఆర్ చెప్పారు. ఆయుష్ విభాగాల్లో పని చేస్తున్న అధ్యాపకుల పదవీవిరమణ వయోపరిమితిని 65 ఏళ్లకు పెంచాలని నిర్ణయించారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులతోపాటు, వైద్యారోగ్యశాఖ పరిధిలో పని చేస్తున్న వారిలో ఏ ఒక్కరినీ మినహాయించకుండా ప్రతి ఒక్కరికీ 10శాతం అదనపు వేతనం ఇవ్వాలని ఆదేశించారు. రాష్ట్రంలో పీజీ పూర్తి చేసిన 1200 మంది వైద్యులను సర్వీసులోకి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రవేటు ఆస్పత్రుల్లో బెడ్ల అందుబాటు విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని, కృత్రిమ కొరత సృష్టించే కఠిన చర్యలు తీసుకుంటామని కేసీఆర్ హెచ్చరించారు..

## సచివాలయం కూల్చివేతకు హైకోర్టు అనుమతి

హైదరాబాద్: తెలంగాణ సచివాలయ భవనాల కూల్చివేతపై కొనసాగున్న ఉత్కంఠకు తెరపడింది. కూల్చివేతకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసింది. భవనాల కూల్చివేతను కొనసాగించేందుకు అనుమతించింది. కూల్చివేత పనులు నిలిపివేయాలని కోరుతూ తెలంగాణ జనసమితి ఉపాధ్యక్షుడు పి.ఎల్.విశ్వేశ్వరరావు, తెలంగాణ ఇంటి పార్టీ అధ్యక్షుడు సుదాకర్ గతంలో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీనిపై గత వారం రోజులుగా సుదీర్ఘంగా విచారించిన ధర్మాసనం ఈ మేరకు తీర్పునిచ్చింది. సచివాలయం కూల్చివేతకు ముందస్తు పర్యావరణ అనుమతి తీసుకోలేదని గతంలో విచారణ సందర్భంగా పిటిషనర్ తరపు న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ ధర్మాసనం దృష్టికి తెచ్చారు.

దీనిపై అడ్వొకేట్ జనరల్ ప్రసాద్ స్పందిస్తూ... కూల్చివేత సమయంలో పర్యావరణ అనుమతి అవసరం లేదని, జీహెచ్ఎంసీ అనుమతి తీసుకున్నామని తెలిపారు. నిర్మాణానికి భూమిని సిద్ధం చేసేందుకు పర్యావరణ అనుమతి అవసరమని, కూల్చివేతలు.. నిర్మాణానికి భూమిని సిద్ధం చేయడానికేనని హైకోర్టు అభిప్రాయపడింది. దీనిపై కేంద్ర పర్యవరణ మంత్రిత్వ శాఖను వివరణ కోరింది. తాజాగా కూల్చివేతకు పర్యావరణ అనుమతులు అవసరం లేదని కేంద్రం చెప్పడంతో పిటిషన్‌ను రద్దు చేస్తూ..సచివాలయ నిర్మాణాల కూల్చివేతకు హైకోర్టు మార్గం సుగమం చేసింది.

## కోవిడ్ కేర్ సెంటర్ల సామర్థ్యం పెంచుతున్నాం

**కోవిడ్- 19 టాస్క్‌ఫోర్స్ నోడల్ ఆఫీసర్ ఎంటీ కృష్ణబాబు**




అమరావతి: రాష్ట్రంలో పెరుగుతున్న కరోనా పాజిటివ్ కేసులను దృష్టిలో పెట్టుకొని 46198 బెడ్లు సిద్ధం చేసినట్లు కోవిడ్- 19 టాస్క్‌ఫోర్స్ నోడల్ అధికారి ఎంటీ కృష్ణబాబు తెలిపారు. ప్రతి జిల్లాలో 5 వేల బెడ్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పశ్చిమగోదావరి, చిత్తూరు జిల్లాలో ఇప్పటికే ఈ మేరకు బెడ్లు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. కోవిడ్ సమాచారానికి సంబంధించి 1902 కాల్ సెంటర్ పని 24 గంటలు నిరంతరాయంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు. కోవిడ్ ఆస్పత్రుల్లో మరిన్ని సౌకర్యాలు పెంచే దిశగా ప్రభుత్వం ఐఏఎస్ అధికారి రాజమౌళిని నియమించిందని.. ఆయనతో పాటు అర్జా శ్రీకాంత్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కమిషనర్ కన్నబాబు కలిసి పని చేస్తారన్నారు. ఇక వైరస్ తీవ్రతరమవుతున్న నేపథ్యంలో అందుకు అనుగుణంగా కోవిడ్ కేర్ సెంటర్ల సామర్థ్యం పెంచుతున్నట్లు కృష్ణబాబు తెలిపారు. అక్కడ ఉన్న పేషెంట్ల ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులు తెలుసుకొనేందుకు వీలుగా హెల్ప్ డెస్క్ పెట్టాల్సిందిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారని పేర్కొన్నారు. అదే విధంగా కోవిడ్ సెంటర్లలో పెట్టే భోజనం, శానిటేషన్, మందులు, మరుగుదొడ్లు, పరిశుభ్రత వంటి తొమ్మిది అంశాలపై ఎప్పటికప్పుడు ఫీడ్‌బ్యాక్ తీసుకుంటామని తెలిపారు. సిబ్బంది ఏమాత్రం అలసత్వం వహించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. "ప్రతి కోవిడ్ సెంటర్ నుంచి ప్రతి రోజు 5 నుంచి 6 మంది దగ్గర నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకుంటాము. రానున్న రోజుల్లో మెరుగైన సదుపాయాల కోసం 17000 మంది వైద్య సిబ్బందిని అదనంగా సిద్ధం చేశాము. కోవిడ్ వలన చనిపోయిన వారి అంత్యక్రియల కోసం 15000 ఇవ్వాలని సీఎం జగన్ ఆదేశాలు జారీ చేశారు. చనిపోయిన సమయంలో 20 మంది, పెళ్లిళ్లకు 50కు మించి మంది హాజరయ్యేందుకు అనుమతి లేదు. నిబంధనలకు మించి గుమిగుడితే పోలీసులు చర్యలు తీసుకుంటారు" అని కృష్ణబాబు పేర్కొన్నారు.

## సమకవియం

### 'మహిమలు'

చతుర్దశ భువన భారాన్ని
లోకహితం కొరకు మోయు ఆదిశేషుడు
ఆదిశేషుడను అవలీలగా
మూపున వహించు ఆది కూర్మమూర్తి
సముద్రమున కృంగిన భూమాతను
కొరలతో పైకెత్తి లోక హితం
గావించిన శ్రీ మహా విష్ణువు
లోక కంటకులను సంహరించి
దుష్టశిక్షణ, శిష్ట రక్షణ, సాధుజన సంరక్షణ
దశావతారాల రూపంలో గావించిన శ్రీహరి
మహాత్ముల మహిమలు అనంతం

... కవిత రచన
సి.ప్రతాప్

## పంచాంగం

మాసం : ఆషాడం; తిథి :త్రయోదశి రా.11.14; మృగశిర రా.8.52; తె.వ.5.31ల | శనివారం 18-07-2020

**మేషం** : సాంస్కృతిక, సేవా కార్యక్రమాల్లో చురుకుగా వ్యవహరిస్తారు. పెద్దల ఆరోగ్య, ఆహార విషయాల్లో మెళకువ అవసరం. మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది.

**వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సుల్లో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయం లోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహ మార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది.

**మిథునం** :ఎల్ఐసి, పోస్టల్ ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు టార్గెట్‌లను అధిగమిస్తారు. ఉపాధ్యాయులకు, రిప్రజెం టేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం.

**కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదా పడతాయి. ఉద్యోగస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. విద్యార్థులకు మిత్రబృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కారమవుతాయి. అంతగా పరిచయం లేని వ్యక్తులకు దూరంగా ఉండటం మంచిది.

**సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సుల్లో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది.

**కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవదర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులు ఓర్పు, నేర్పుతో విజయాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయి.

**తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ ముఖ్యం.


**వృశ్చికం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కొంతమంది మీ నుంచి ధనం లేక ఇతత్రా సహాయం ఆర్థిస్తారు. ముఖ్యుల రాకపోకలు అధికం అవుతాయి.

**ధనుస్సు** : వృత్తి వ్యాపారులకు అన్నివిధాలా అనుకూలం. కీలకమైన సమస్యలు పరిష్కారం కావటంతో మీలో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. కుటుంబీకుల కోరికలు తీరుస్తారు. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చల్లో మీ అభిప్రాయాలకు ఆమోదం లభిస్తుంది. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు.

**మకరం** : ఒక కార్యం నిమిత్తం ప్రయాణం చేస్తారు. పత్రికా సంస్థలలోని వారికి ఊహించని సమస్య లెదురవుతాయి. దంపతుల మధ్య చిన్న చిన్న కలహాలు, చికాకులు తప్పవు. కోర్టు వ్యవహారాల్లో కొంత పురోగతి కనిపిస్తుంది. డాక్టర్లు అరుదైన చికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొంటారు.

**కుంభం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి.

**మీనం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సుల్లో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయం లోను త్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి.




## వేంకటేశ్వరుని సత్య లీలలు..

### సంకీర్తన

నిత్యకల్యాణం.. పచ్చతోరణం అనే మాట వేంకటేశ్వరస్వామికి సంబంధించినదే. అసలే వైభవంతో వెలుగొందే స్వామి .. అలాంటి ఆయన కల్యాణోత్సవం చూడటానికి రెండుకళ్ళూ చాలవు. స్వామి కల్యాణోత్సవాన్ని తిలకించడమే ఈ జన్మకి దక్కిన మొదటి అదృష్టమైతే, ఇక ఆ స్వామికి కల్యాణోత్సవాన్ని జరిపించడం వలన ఎంతటి పుణ్యఫలితాలు కలుగుతాయో అర్థం చేసుకోవచ్చు.అందుకే తిరుమలలో స్వామికి కల్యాణం జరిపించడానికి భక్తులు పోటీలు పడుతుంటారు. ఇక అంతవరకూ వెళ్లే అవకాశం లేని వాళ్లు తమకి దగ్గరలో గల వేంకటేశ్వరస్వామికి కల్యాణం జరిపిస్తుంటారు. అవకాశాన్ని బట్టి కుటుంబసభ్యుల వరకూ .. బంధువులను పిలిచి ఈ వేడుకను జరుపుతుంటారు. మనసులోని కోరికలు ఫలించడం కోసం .. ఫలించడం వలన ఈ వేడుకను జరిపిస్తుంటారు.ఇక ప్రతి ఏడాది ఈ వేడుకను జరిపించే భక్తుల సంఖ్య కూడా అధికంగానే వుంటుంది. వేంకటేశ్వర స్వామికి .. అమ్మవారికి అత్యంత భక్తిశ్రద్ధలతో ఇలా కల్యాణాన్ని జరిపించడం వలన, సమస్త కష్టనష్టాలు తొలగిపోతాయి. దోషాలు .. పాపాలు .. నశించిపోతాయి. దారిద్ర్యము .. దుఃఖము దూరమై ఆయురారోగ్యాలు కలుగుతాయి. స్వామివారి కల్యాణాన్ని చేయించినవారికి ఎంతటి పుణ్యఫలం లభిస్తుందో, చూసినవారికి సైతం అంతటి పుణ్యఫలం లభిస్తుందని స్పష్టం చేయబడుతోంది.

లోకకళ్యాణం కొరకై యజ్ఞం తలపెట్టిన మహర్షులు త్రిమూర్తులలో గొప్పవారెవరో నిర్ణయించమని భృగుమహర్షిని పంపుతారు. అరికాలిలో నేత్రం కారణంగా తనకి గల శక్తిపట్ల గర్వితుడై ఉన్న భృగు మహర్షి, తొలుత సత్యలోకాన్ని చేరాడు. వేదగానం చేస్తూ బ్రహ్మదేవుడు, ఆయన గాత్రానికి వీణానాదాన్ని అందిస్తూ సరస్వతీ దేవి సంగీతంలో సంలీనులై ఉన్నారు. ఆలుమగలిద్దరూ ఒకే అనుభూతిలో లయించి ఉండగా ఆ అనునాదం అనంతమై విస్తరించింది. భృఎిగు రాక వారిని ఆటంక పరచలేదు. దాంతో వారు ఆయన రాకకి స్పందించలేదు. బ్రహ్మకు భూలోకంలో ఆలయాలుండవని శపించిన భృగవు, నేరుగా కైలాసానికి వెళ్ళాడు.

కైలాసంలో శివపార్వతులు నాట్యంలో లీనమై ఉన్నారు. ఆది దంపతులతో బాటు గణపతి కుమారస్వామి సహితంగా నందీ భృంగీ, రుద్రగణాలు ఆ పారవశ్యంలో ఉన్నారు. ఇక్కడా భృగు మహర్షికి స్వాగత సత్కారాలు లభించలేదు. పార్వతీపరమేశ్వరులు తాళం తప్పకుండా చేస్తున్న నాట్యం సర్వసృష్టికీ శృతిలయలై ఉంది. అహంకార రహితుడై ఉండి ఉంటే భృగు మహర్షి, ఆది దేవుడు నాట్యమాపి తనని పలకరించే వరకూ సహజంగా, భక్తిగా, వేచి ఉండేవాడు. కానీ భృగువుకి అదనపు శక్తి ఉంది. దాని తాలూకూ అహంకారమూ ఉంది. కాబట్టి భక్తుడు భగవంతుడి కోసం వేచి ఉండటం కాదు, భగవంతుడే భక్తుడి రాక కోసం మెళకువతో ఉండాలనుకున్నాడు. దాంతో ఆగ్రహాన్ని నిగ్రహించుకోలేక లింగాకృతికే తప్ప పరమేశ్వరుడి రూపానికి అర్చనలుండ రాదని శపించి వైకుంఠానికి వెళ్ళాడు. అక్కడ లక్ష్మీనారాయణులు చదరంగ వినోదంలో ఉన్నారు.



సత్యలోకంలో బ్రహ్మ సరస్వతుల హృదయాలు సంగీత భరితమైతే, కైలాసంలో శివపార్వతుల తనువులు నాట్యగ తిలో లయించి ఉన్నారు. వైకుంఠంలో లక్ష్మీ విష్ణువులు మేధస్సు పరంగా చదరంగ క్రీడలో మునిగి ఉన్నారు. సృష్టి స్థితి లయకారులం కదా అని త్రిమూర్తుల్లో ఎవరూ ఇల్లాలితో గడపటానికి టైం లేదు. బిజీగా ఉన్నాం అనలేదు, అను కోలేదు.

క్రీడా వినోదంలో మునిగి ఉన్న శ్రీహరి శ్రీదేవిలను చూశాడు భృగువు. అప్పటికే ఆగ్రహం హద్దులు దాటి ఉంది. కాలెత్తి మహా విష్ణువు వక్షస్థలంపై తన్నాడు. గుండెలపై తన్నిన బిడ్డణ్ణి చూసిన తండ్రిలా శాంతంగా చిరునవ్వు నవ్వాడు శ్రీహరి.

## నిరుపేద కుటుంబాలకు

# బియ్యం, కూరగాయలు, నిత్యావసర వస్తువులు అందజేసిన వివేకానంద సేవా సంస్థ

- పేద కుటుంబాలను ఆదుకోవడం కోసం...
119 రోజులుగా.. అలుపెరగకుండా.. సేవా కార్యక్రమాలు..

- నిరుపేద కుటుంబాలకు..శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ అండగా నిలిచి ఆదుకుంది.

- నిరుపేద కుటుంబాలు ఆకలితో ఉండకూడదనే..ఆశయంతో.. బియ్యం, కూరగాయలు, నిత్యావసర వస్తువులు అందజేసింది.



విశాఖపట్నం : కరోనా నేపథ్యంలో నిరుపేద కుటుంబాలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించామని సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు తెలిపారు. కరోనా మహమ్మారి కారణంగా జీవనోపాధి లేక నిరుపేద కుటుంబాల పరిస్థితి దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ఒక్క నిరుపేద కుటుంబం ఆకలితో ఉండకూడదనే ఆశయంతో.. 119 రోజులుగా నిర్విరామంగా అలుపెరగకుండా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. నిరుపేదల కడుపు నింపడం కోసం ప్రతిరోజు అలుపెరగకుండా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. స్థానికంగా ఉన్న ప్రతీ నిరుపేద కుటుంబానికి బియ్యం బస్తాలు, నిత్యావసర వస్తువులు, కూరగాయలు, పండ్లు, శానిటైజర్లు, మాస్కులు సబ్బులు పంపిణీ చేశామని తెలియజేశారు. ప్రభుత్వ ఘోషా ఆసుపత్రిలో ఉండే గర్భిణీలకు, బాలింతలకు, వారి సహాయకులకు, భవన నిర్మాణ కార్మికులకు, రిక్షా కార్మికులకు, కూరగాయల రైతులకు, ఆటో కార్మికులకు, ఆరోగ్య సిబ్బందికి, జీవీఎంసీ పారిశుద్ధ్య సిబ్బందికి, పోలీసులకు, హమాలీలకు ఉదయం అల్పాహారాలు రాగి జావ, మధ్యాహ్నం భోజనాలు, రాత్రి బోజనాలు పంపిణీ చేయడం జరిగిందని జీవిఎంసి పారిశుద్ధ్య సిబ్బందికి, పోలీసులకు, హమాలీలకు ఉదయం అల్పాహారాలు రాగి జావ, మధ్యాహ్నం భోజనాలు, రాత్రి భోజనాలు పంపిణీ చేయడం జరిగిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో..వాసుపల్లి ఉమాదేవి పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షన్ 2020-21 పై అవగాహన



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ములగాడ: జివియంసి (న్యూ 40వ వార్డు) 45వ వార్డు ఎకేసీ కాలనీలో రెసిడెన్సీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు 2020-21 స్వచ్ఛ సర్వేక్షన్ పై శుక్రవారం జోన్ - 4 ప్రజా అరోగ్యశాఖ శానిటరీ ఇనిస్పెక్టర్ల సూపర్ వైజర్ (ఎస్ ఎస్) కిషోర్ అవగాహణ కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఇంట్లో లభ్యమయ్యే వ్యర్ధాలను ఇంటివద్దే తడి-పొడి చెత్తగా వేరు చేయాలని అలాగే ప్రమాదకరమైన చెత్తను కూడా వేరు చేయాలని అలా వేరు చేసిన చెత్తను తమ ఇళ్ళకు ప్రతీరోజు వస్తున్న పారిశుద్య కార్మికులకు అందజేయాలన్నారు. అలా కాకుండా వ్యర్ధాలను రహదారులపైన, కాలువల్లోను వేస్తే అనేక వ్యాధులు ప్రబలే అవకాశముందని హెచ్చరించారు. అదేవిధంగా తడి చెత్తను ఇంట్లోనే కంపోస్టింగ్ చేసి ఎరువులను తయారు చేసుకోవచ్చన్నారు. అలా తయారు చేసిన ఎరువులను తమకు ఉపయోగం లేని యెడల జీవీఎంసీ తమ నుండి కొనుగోలు చేస్తుందన్నారు. వార్డు వైఎస్సార్ సిపి కార్పొరేటర్ అభ్యర్థి గుండపు నాగేశ్వరరావు మాట్లాడుతూ, వాతావరణంలో వస్తున్న మార్పుల వలన సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, చికున్ గునియా వంటి వ్యాధులు సంభవించే అవకాశమున్నందున తమ ఇళ్ళల్లోనూ, ఇంటి పరిసరాలలోనూ నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. నీటి నిల్వల్లోనే లార్వా ఉత్పత్తి అవుతుందని,దీని ద్వారా దోమలు వృద్ధి చెంది ప్రాణాంతక రోగాలకు కరణమవుతాయని అన్నారు. ప్రతీ ఆదివారం డ్రైడేగా పాటించి ఇంటి లోపల, బయట గల నీటి నిల్వలను తొలగించి అయా పాత్రలను శుభ్రం చేసి ఆరబెట్టిన అనంతరం మరలా మంచినీటిని నింపుకోవాలన్నారు. వాడిపడేసిన కొబ్బరిబొండాలు, వినియోగంలో లేని టైర్లు, బిరడాలు లేని సీసాలు తదితర వస్తువులు ఇంటిలోపల గాని ఆవరణలో గాని ఉంచరాదన్నారు. ప్రతీ ఒక్కరూ తమ ఆరోగ్యంతో పాటు తమ పరిసర ప్రాంతాలలో ఉన్నవారి ఆరోగ్య పరిరక్షణకు తగిన అవగాహణ ఏర్పర్చుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు శానిటరీ ఇనిస్పెక్టర్ నమ్మి శివప్రసాద్ యాదవ్, శ్రీ నూకభింక రెసిడెన్సీ వెల్ఫేర్ అసోసియేషన్ సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ ప్రభుత్వం రైల్వే శాఖను


# కార్పొరేటర్ వ్యక్తుల చేతికి అప్పగిస్తే సహించేది లేదు

**సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి గనిశెట్టి సత్యనారాయణ**



పరవాడ : దేశంలోనే 167 సంవత్సరాలు చరిత్ర కలిగిన రైల్వే శాఖను కార్పొరేట్ వ్యక్తుల చేతులకి నరేంద్ర మోడీ ప్రభుత్వం అప్పగిస్తే సహించేది లేదని సి ఐ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గని శెట్టి సత్యనారాయణ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద నెట్వర్క్ కలిగిన రైల్వే శాఖ లో సుమారు 12.3 లక్షల ఉద్యోగులు పనిచేస్తున్న రైల్వే ని కార్పొరేట్ వ్యక్తులకు కట్టబెట్టడం దుర్మార్గం అని అన్నారు. శుక్రవారం తాడి రైల్వే స్టేషన్ ఎదుట సి ఐ టి యు కార్యకర్తలతో సామాజిక దూరం పాటిస్తూ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే ప్రజల సంపదతో నిర్మించుకున్న రైల్వే శాఖను కార్పొరేట్ వ్యక్తుల చేతులకు మోదీ ప్రభుత్వం అప్పగించి రైల్వే ఉద్యోగులను, నిరు ద్యోగులుగా మారిస్తే సహించేది లేదని సిఐటియు జిల్లా పార్టీ తరపున హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో కె పోతినాయుడు, ఎం చిట్టిబాబు, కే అప్పలరాజు, ఎస్.వెంకట్‌లక్ష్మి, పలువురు సిఐటియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాపట్లలో అంబేద్కర్ విగ్రహం కూల్చివేతను ఖండించండి





దేవరాపల్లి : విజయవాడ నడిబొడ్డున 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించి శంకుస్థాపన చేసి ఆ భ్రమ తొలగిపోకముందే రాష్ట్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహాలన్ని తొలగించే పథకం అమలు ప్రారంభమైందని దళిత సంఘాల నాయకులు కాటపల్లి అప్పారావు అన్నారు. దేవరాపల్లిలో శుక్రవారం విలేకర్లతో మాట్లాడారు. బాపట్లలో అంబేద్కర్ విగ్రహం కూల్చివేత కార్యక్రమంలో స్వయంగా పోలీసులే చేపట్టి అమలు చేయడం ప్రభుత్వ విధానాలకు నిదర్శనమన్నారు. ఇది ముమ్మాటికీ దళితులపైదాడేనని ఆరోపించారు. ఈ సంఘటన ను ప్రతి ఒక్కరు తీవ్రంగా ఖండించాలన్నారు. తమిళనాడు లో దుండగులు తొలగించిన విగ్రహం స్థానంలో అక్కడి ప్రభుత్వం వెంటనే మరో విగ్రహాన్ని ఏర్పాటు చేసిందన్నారు . ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వయంగా కూల్చివేతే పథకం అమలు చేస్తుంది కనుక ప్రభుత్వం మరల విగ్రహాన్ని ఏర్పాటుచేయదనేది స్పష్టం కనిపిస్తుందన్నారు.

దళితలను వారి హక్కులను రాజ్యాంగ బద్దంగా కాపాడతామని రాజ్యాంగపై ప్రమాణం చేసి, ఇన్ని అకృత్యాలు జరుగుతున్న కనీసం నోరు మెదపకపోవడం శోచనీయం . దళిత ప్రతినిధులు తక్షణమే రాజీనామాలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అంబేద్కర్ విగ్రహం కూల్చిన చోటే విగ్రహం నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# వనదుర్గ ఆలయంలో ఘనంగా చండీ హెూమం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై కొలువైయున్న వనదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం చండీ హెూమము ఘనంగా నిర్వహించారు.ఉదయం 9 గం.లకు పండితులు విఘ్నేశ్వర పూజ,పుణ్యాహ వచనం,అమ్మవారికి మూల,మంత్ర జపములు,సప్తపతి పారాయణములు నిర్వ హించారు. 11 గం.లకు పూర్ణహుతి గావించారు. పూజా కార్యక్రమాలను కొంపెల్ల.మూర్తి,కూచిబొట్ల.ప్రసాద్,దేవులపల్లి.ప్రసాద్ మరియు వేదపండితులు, అర్చకులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో ఈరంకి జగన్నాధరావు, ఆలయ అధికారులు,సిబ్బంది,భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. వేద పండితుల వేద ఆశీర్వాదములు అనంతరం తీర్ధ,ప్రసాదములు అందజేశారు.



విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యా లయంలో శుక్రవారం పత్రికా విలేకరుల సమా వేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో విశాఖ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు పాశర్ల ప్రసాద్. వీ. ఎస్. ఎన్ మూర్తి యాదవ్. గొల్లిగి ఆనంద బాబు. పల్లా శ్రీనివాసరావు జిల్లా అధికార ప్రతినిధలు ప్రసాద్ శ్రీనివాసరావు, సనపల పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిరైతు ఈ - పంట నమోదు చేసుకోవాలి



అచ్యుతాపురం : ప్రతిరైతు ఈ - పంట నమోదు చేసుకుంటేనే ప్రభుత్వ పథకాలు అందుతాయని వ్యవసాయ విస్తరణ అధికారి కె.బి.సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం మండలంలో చోడపల్లి, వెదురువాడ, మడుతూరు గ్రామాలలో సంయుక్త అజమాయిషి ఆధ్వర్యంలో వ్యవ సాయ విస్తరణ అధికారి, విఆర్ఒ, సర్వేయర్లు రైతుల పొలాల్లో ఈ - పంట నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో విఆర్ఒపి చిన అప్పారావు, సర్వేయరు నూకరాజు విఆర్ఎ శ్రీను, వాలంటీర్ ప్రసాద్ రైతులు ధర్మిరెడ్డి సత్యం, తమరాన దేముడు పాల్గొన్నారు.

# నిత్యావసర సరుకులు పంపిణీ



భీమునిపట్నం : స్థానిక గొల్లలపాలెం లో ఉన్న ఎ.ఎం.జి స్కూల్ యాజమాన్యం వారి ఆర్థిక సహాయంతో ప్రిన్సిపాల్ కె శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వంద మంది విద్యార్థుల కుటుంబాలకు నిత్యావసర వస్తువుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీచర్లు కుసుమ ప్రియ, రామకృష్ణ, మరడయ్య, కామేశ్వర్ లు పాల్గొన్నారు. వైయస్ జగన్ ను కలిసిన అదీప్ రాజ్ లి పరవాడ తాడేపల్లి, అమరావతిలో ముఖ్యమంత్రివర్యులు వై.ఎస్.జగన్మోన్‌రెడ్డిని పెందుర్తి శాసన సభ్యులు అన్నంరెడ్డి అధీప్‌రాజ్ మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరము అయన ఈ నియోజకవర్గము యొక్క అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు పై చర్చించి మరియు పారిశ్రామిక ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని, తాడి గ్రామాన్ని తరలించేందుకు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా అయన కోరారు.

# మడుతూరు పాల సొసైటీ అధ్యక్షుడుని మార్చాలి



అచ్యుతాపురం : మడుతూరు పాల సొసైటీ అధ్యక్షుడుని మార్చాలని, ఆ గ్రామ పాల సొసైటీ సభ్యులు విశాఖ డెయిరీ యాజమాన్యానికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు.

మడుతూరు పాల సొసైటీ అధ్యక్షుడు 5 సంవత్సరాల కాలపరిమితి ముగిసిందని, కొత్త అధ్యక్షుడుని ఎన్నుకునేలా చర్యలు తీసుకోవాలని ఆ సొసైటీకి చెందిన పాడిరైతులు కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో మాజీ ఎంపిటీసీ మోటూరు సంజీవ్, బలిరెడ్డి శ్రీను, తోట వెంకటేష్, ఎం శ్రీనువాస రావు, మోటూరు నాగేశ్వరరావు, పి.సత్యారావు, పి.బాబురావు తదితరులు ఉన్నారు.

# రైల్వే ప్రైవేటీకరణకు నిరసిస్తూ ధర్నా?




అరకులోయ : ప్రజా రవాణా లో భారతీయ రైల్వేలు అత్యంత కీలక పాత్ర నిర్వహిస్తున్నాయని సామాన్య పేదప్రజలకు అందుబాటులో ఉన్న రవాణా సౌకర్యం రైల్వే లేనని వీటి ప్రైవేటీకరణను తీవ్రంగావ్యతిరేకిస్తూ శుక్రవారం అరకు రైల్వే స్టేషన్ వద్ద సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు అనేక దేశాల్లో రైల్వే ప్రైవేటీకరణ మంచి ఫలితాలు ఇవ్వలేదని బ్రిటన్ లాంటి దేశాల్లో తిరిగి ప్రభుత్వం రైల్వే నిర్వహణ బాధ్యతలు చేపట్టిందని తెలియజేశారు. రైల్వే ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అరకు రైల్వే స్టేషన్ ప్రధాన ద్వారం వద్ద జెండాలుపట్టుకొని శుక్రవారం సిపిఐ నిరసన కార్యక్రమం చేపట్టింది ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రైల్వే పట్టాలు రైల్వే స్టేషన్లు తదితరాలు ప్రజాలావని రైలు ప్రైవేటీకరణ వల్ల టికెట్టు చార్జీలు పెరిగి సామాన్యుల ప్రయాణం చేయడానికి ప్రయాణం చేయలేని పరిస్థితి ఏర్పడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కె.రామారావు గిరిజన సంఘం కార్యదర్శి పి .రామన్న శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఇసిఎస్ ఉన్నతాధికారులను కలిసిన రాష్ట్ర సిఇసి సభ్యులు దామా సుబ్బారావు

గాజువాక: 86వ వార్డులో అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగిపోతున్న 86వార్డు కార్పొరేటర్ అభ్యర్థి, సిఇసి సభ్యులు దామా సుబ్బారావు ఆర్.ఇ.సి.ఎస్ ఉన్నతాధికారులను శుక్రవారం కలిసి వార్డులో ఉన్న పలు సమస్యలపై చర్చించారు. వార్డులోని శివాజీ నగర్ లో ఉన్న పూరి పాకలకు కరెంటు మీటర్లు ఇవ్వాలని, అలాగే దువ్వాడ సెక్టార్-2 లో ట్రాన్స్ఫర్మర్ కెపాసిటీ పెంచాలని, అలాగే వార్డులో ఎక్కడెక్కడ అయితే విద్యుత్ స్థంబాలు పడి పోయి, శిథిలావస్థకు చేరుకున్నాయో వాటి నన్నిటిని కూడా సరి చేయాలనీ దామా సుబ్బారావు ఆర్ఇసిఎస్ ఉన్నతాధికారులను కోరారు. ప్రజల సమస్యలను అర్ధం చేసుకొని ఈ సమస్యలన్నిటినీ కూడా త్వరగా పూర్తి చేయాలని కోరారు.


అధికారులకు సమస్యలను విస్తరిస్తున్న దృశ్యం

## కరోనాపై ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలి

### కెఎన్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్, 32వ వార్డ్ ఇండిపెండెంట్ అభ్యర్థి కందులనాగరాజు



విశాఖపట్నం : విశాఖనగరంలో కరోనా రక్కసి విలయతాండవం చేస్తోందని, ప్రతిఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కేఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,32వ వార్డ్ ఇండిపెండెంట్ అభ్యర్థి కందులనాగరాజు పిలుపునిచ్చారు. ఈ రోజు మీడియాతో కందుల మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి చెప్పినట్లు తగిన జాగ్రత్తలు తీసుకుంటే ఈ మహమ్మారినుంచి తప్పించు కోవచ్చని అభిప్రాయపడ్డారు.ప్రస్తుతం విశాఖ నగర ప్రజలను కరోనా బెంబేలెత్తి స్తోందని, మాస్క్ ధరించడం, కనీస దూరం పాటించడం, వ్యక్తిగత శుభ్రత తప్పనిసరిగా పాటించాలని, అవసరంలేకుండా ఎవ్వరు బయటకురావద్దని కందుల కోరారు.కుటుంబసభ్యులను కూడా తాకలేని పరిస్థితుల్లో ప్రజలు ఉన్నారని, అవగాహనా రాహిత్ర్యంవల్ల కుటుంబసభ్యులమధ్య బంధాలు క్షీణిస్తున్నాయని కందుల ఆవేదన వ్యక్తం చేసారు.ప్రజలందరికీ ముందుగా అన్ని సౌకర్యాలు కల్పించి,అందరినీ అప్రమత్తం చేసి కనీసం నెలరోజుల పాటు కఠినంగా లాక్ డౌన్ అమలు చేస్తే కరోనా మహమ్మారి నుంచి త్వరగా బయటపడ వచ్చని ప్రభుత్వానికి కందుల నాగరాజు సూచించారు.అలాగే అర్హులైన పేదలకు కరెంటు బిల్లులు ప్రభుత్వమే చెల్లించేవిధంగా,గ్యాస్ సిలండర్లను కూడా ప్రభుత్వం ఉచితంగా అందచేసేవిధంగా ఆలోచన చేయాలనీ కందుల సూచించారు.ఇప్పటికే అన్నివర్గాలవారిలో ఎంతోమందికి నగదు సహాయం చేసిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తాను సూచించిన అంశాలను పరిగణలోనికి తీసుకొని అమలుచేస్తే వైస్ రాజశేఖర్ మాదిరిగానే తనయుడు జగన్మోహన్ రెడ్డిని కూడా ప్రజలు గుండెల్లో పెట్టుకుని చూసుకుంటారని కందుల నాగరాజు అభిప్రాయపడ్డారు.

## ప్రతి ఒక్కరికి ఉపాధి పనిదినాలు కల్పిస్తాం

### -ఏపిడి జె.మణికుమార్



దేవరాపల్లి : పని దినాలు కలిగి ఉన్న ప్రతి ఉపాధి కూలీ కి తప్పక వందరోజుల పని దినాలు కల్పిస్తామని ఏపిడి జే. మణికుమార్ అన్నారు.శుక్రవారం దేవరాపల్లి వచ్చిన ఆయన ఉపాధి కూలీలు తో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ కరోనా వైరస్ విపత్కర వేల ప్రభుత్వం ప్రతి ఉపాధి కూలీ కి పని కల్పించాలని ఆదేశాలు జారీ చేయడంతో ఏప్రిల్, మే, జూన్, మూడు నెలలో కేవలం మండలంలో రూ.6 కోట్ల 99 లక్షలు రూపాయలు కూలీల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని,అలాగే దేవరాపల్లి గ్రామానికి మూడు నెలలకు సంబంధించి రూ. 33.49 రూపాయలు కూలీల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. పని దినాలు కల్పించడంలో వీ ఆర్ పి లు అలసత్వం వహించ వద్దని ఆయన తెలిపారు. ఏ గ్రామంలో పని లేదో ఆ కూలీలను పక్క గ్రామాలకు పంపి ఉపాధి కూలీ కల్పిస్తామని ఆయన అన్నారు. ఈయన వెంట ఎంజిఎన్ఆర్ జిఎస్ ఏపీఓ చంద్రకళ, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ (ఈసి) బి. రమేష్ నాయుడు ఉన్నారు.

## ఏ సంక్షేమం కావాలన్నా వైసీపీ నాయకుడ్ని కలవాలని ఒత్తిడి

### జనసేన నియోజకవర్గ నాయకులు సూర్యచంద్ర



గొలుగొండ : మండలంలో ఉన్న అన్ని సచివాలయ పరిధిలో వాలంటీర్లు ప్రభుత్వ పథకాలు, రేషన్ కార్డులు వంటి ఏ సంక్షేమ పథకాలు కావాలన్న వైసిపి నాయకులను కలవాలని ఒత్తిడి చేయడం ఎంత వరకు సమంజసమని జనసేన నర్సీపట్నం నియోజకవర్గ నాయకులు రాజాన వీరసూర్యచంద్ర ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం గొలుగొండ మండల పరిషత్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ గొలుగొండ మండలంలో ఉన్న అన్ని గ్రామాల వాలంటీర్లు ప్రస్తుత ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఆయా గ్రామాల్లో ఉండి అర్హులై ఎవరైతే సంక్షేమ పథకాలు నోచుకోని వారు ఉంటారో వారిని ఆయా గ్రామాల్లో ఉండే స్థానిక వైసిపి నాయకుల ఇంటికి రప్పించుకొని, మీకు సంక్షేమ పథకాలు మేము ఇస్తున్నాం మేము ఎప్పుడు చెబితే అప్పుడు మీటింగ్లకు పిలిస్తే రావాలని చెబుతున్నారన్నారు. అంతేకాకుండా మేము ఎప్పుడు ఎన్నికల్లో పోటీ చేసినా మాకే ఓటు వేయాలని చెప్పడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. మీరు ఏ పార్టీలో ఉన్నా మా పార్టీలోకి వచ్చిన తర్వాత మీకు పథకం వర్తింపజేస్తామని భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. అంతేకాకుండా ఇప్పటి వరకు లబ్ధిపొందుతున్న వారిని గత ప్రభుత్వ హయాం నుంచి ఉన్న లబ్ధిదారులను, ఎప్పటి నుంచో రైస్ కార్డుదారులు, డి పట్టాదారులు, పింఛన్‌దారులను కూడా మీరందరూ కూడా మా పార్టీకి సానుభూతిపరులుగా ఉంటేనే మీకు అన్ని పథకాలు వర్తిస్తాయని లేదంటే వచ్చే నెలలో రేషన్ రాదు, పింఛన్ రాదు, మీ డిపట్టా రద్దు చేస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా లేక రాచరికపు పాలనలో ఉన్నామా, ఇలా బెదిరింపులకు గురి చేసి పథకాలు వర్తింపజేస్తారా..? కొత్తగా ఏ పథకం వర్తింపజేయాలన్న స్థానిక నాయకుడ్ని కలవాల్సిందే అని హుకుం జారీ చేయడం ఏంటని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి మేము కులం చూడం, మతం చూడం, ప్రాంతం చూడం, పార్టీ చూడం అర్హులు అయితే చాలు పథకం వర్తింపజేస్తామని చెబుతుంటే నాయకులు మాత్రం దానికి విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారన్నారు. ఈ విషయంపై తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపిడిఓ డేవిడ్‌రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం రూరల్ అధ్యక్షులు వూడి చక్రవర్తి, నాయకులు సఖిరెడ్డి మరిడేశ్వరరావు(మణిబాబు), తుంపాల ప్రసాద్, వెదుర్ల తాతేలు, చెల్లూరి అశ్వినికుమార్, పాతాళ శివ, అప్పికొండ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నెలాఖరున అంతర్జాతీయ తెలుగు సంస్కృతీ సంబరాలు


గార రంగనాథం

రాజాం : ఈనెల 23 నుండి 25 వరకు అంతర్జాతీయ తెలుగు సంస్కృతీ సంబరాలను ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా)నిర్వహిస్తున్నట్టు తానా శ్రీకాకుళం జిల్లా ప్రతినిధి,రాజాం రచయితల వేదిక నిర్వాహకుడు గారరంగనాథం తెలిపారు. 'ఒకేమాట-ఒకే కుటుంబం' నినాదంతో ప్రపంచం లోని తెలుగువారి నందరినీ ఏకం చేయలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాలను నిర్వహి స్తున్నట్టు ఆయన చెప్పారు. అంతర్జాలం ఆధారంగా నిర్వహించే ఈ కార్యక్రమంలో ప్రధానంగా తెలుగు వెలుగు, రంగస్థలం, కళాకృతి, రాగమంజరి, నాదామృతం, అందెల రవళి, భువనవిజయం అనే ఎనిమిది విభాగాలు ఉంటాయని, వీటిలోనే 26 ఉపవిభాగాలు ఏర్పరిచారని ఆయన వివరించారు. ఈ సందర్భంగా జరుగనున్న పోటీలలో పదివేలమంది ఔత్సాహికులు తమ పేర్లు నమోదు చేసుకున్నారని,ఈ నెల 21వరకు పేర్లు నమోదుకు అవకాశం ఉందని,వందలాదిమంది న్యాయ నిర్ణేతలు ఈకార్యక్రమానికి సిద్ధంగా ఉన్నారని గురువారం రాత్రి అంతర్జాలవేదికపై తానాసంస్థ సలహాదారు దీర్ఘాశి విజయభాస్కర్ తెలియజేశారని వారన్నారు. 'తెలుగువెలుగు' విభాగంలో తెలుగు పద్యపఠనం, సామెతలు, చందమామకథలు, పరభాషలేకుండా పలుకు అనే ఉప విభాగాలు ఉన్నాయని రంగనాథం చెప్పారు. వీటిలో పదహారేళ్ళ లోపువారికి ఒకే ఆవర్తంలోను, పైబడినవారిని రెండు విడతలు గాను పోటీలు నిర్వహిస్తారని తెలిపారు. అంతిమంగా 'తెలుగువెలుగు' విభాగంలో పని చేసిన న్యాయనిర్ణేతలు తనతోపాటు 50మంది 'భువన విజయం' బృందంగా చర్చించి,తెలుగు అంతర్జాతీయ భాషగా ఏర్పడడానికి తగు సూచనలు, సలహాలతో, విధానపరమైన ఒక పత్రాన్నితయారు చేస్తారని రంగనాథం వివరించారు.

## అక్రమ రవాణా మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్న రైల్వే పోలీసులు



విశాఖ క్రైమ్ : దేశ రాజధాని ఢిల్లీ నుండి ఏపీ ఎక్స్‌ప్రెస్ ట్రైన్ లో విశాఖపట్నం వస్తున్న ఒక ప్రయాణికుని వద్ద 30 వేల రూపాయల విలువ గల మద్యం బాటిళ్లను రైల్వే జీఆర్పీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం ఉదయం రైల్వే డిఎస్పి ఆర్.శ్రీనివాస్ ఆదేశాల మేరకు సీఐ శరత్ రాజ్‌కుమార్ తమ సిబ్బందితో తనిఖీలు చేపట్టగా ట్రైన్ నెంబర్ 02806 ఏపీ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణికుల్ని తనిఖీలు చేయగా శ్రీకాకుళం జిల్లా వాసి పట్నాన వెంకటేష్ బ్యాగ్ లో ఇరవై మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా మరో ప్రయాణికుడు విశాఖ రూరల్ కె.కోటపాడు ప్రాంతానికి చెందిన చల్లా అజయ్‌కుమార్ బ్యాగ్‌ను తనిఖీ చేయగా 17 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని సదరు ఇద్దరు ప్రయాణికులపై కేసు నమోదు చేసినట్లు రైల్వే డిఎస్పి ఆర్.శ్రీనివాస్ తెలియజేశారు. రైల్వే ప్రయాణికులు ప్రయాణ సమయంలో అక్రమ మద్యం రవాణా చేసిన, ఏరకమైన చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, ఈ తనిఖీలలో రైల్వే ఇన్‌స్పెక్టర్, సబ్ ఇన్‌స్పెక్టర్, జిఆర్పి పోలీసులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంత సరిహద్దుల్లో కరోనా కలకలం

అనంతగిరి : మండల సరిహద్దుల్లో కరోనా మహమ్మారి వ్యాపించడంతో ప్రజలంతా భయభ్రాంతులకు గురవుతున్నారు అయితే అనంతగిరి మండలం సరిహద్దుల్లో ఉన్న బొడ్డవార శృంగవరపు కోట కరోనా మహమ్మారి కేసులు నమోదవడంతో మన్యంలో కూడా కేసులు నమోదు కావడంతో మన్యంలో ప్రజలంతా కూడా ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని బిక్కు బిక్కుమంటూ బ్రతుకు తున్నారు అయితే ఈ నేపథ్యంలో వర్షాలు విపరీతంగా కురవడంతో పాటు కరోనా మహమ్మారి మరింత పెరిగే అవకాశాలు ఉండడంతో ప్రజలంతా భయాందోళనకు గురవుతున్నారు. అయితే ఎక్కడికక్కడ గ్రామ వాలంటీర్లు కరోనా పై అవగాహన పెంచుతూ ప్రజలను మరింత అప్ర మత్తంగా ఉండమని తెలియజేస్తున్నారు. అయితే మాస్కులు తప్పని సరిగా ధరించమని సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోమని మరియు భౌతిక దూరం పాటించమని అవసరం లేకుండా ఒకరింటికి ఒకరు వెళ్లకూడదని ఇలా ప్రజలందరికీ కూడా తగు జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు.

## రిక్షా కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి



దేవరాపల్లి : మండలంలోని పలు గ్రామాల్లో ఉపాధి లేక అల్లాడుతున్న రిక్షా కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని ఏఐటీయూసీ మండల కన్వీనర్ రాయి సింహాద్రప్పడు డిమాండ్ చేశారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద శుక్రవారం రిక్షా కార్మికులతో ఆందోళన చేపట్టారు. అనంతరం ఎంపీడీఓ సుబ్బలక్ష్మి కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దేవరాపల్లి మండ లం లో రిక్షా కార్మికులు కరోనా సమయంలో ఉపాది లేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నా రన్నారు. ప్రభుత్వం బి సీ కోర్పోరేషన్ ఎస్ సి, ఎస్ టి కార్పోరేషన్ ద్వారా రిక్షాలు లేని వారికి రిక్షాలు ఇచ్చి ఆదుకోవాలన్నారు. నాల్గు నెలలకు రూ.వేలు ఆర్థిక సాయం ఇచ్చి రిక్షా కార్మికుల ను ప్రభుత్వం ఆదుకోవాలి కోరారు.ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు లెక్కల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## స్వీయ నియమాలను పాటించాలి

### - కరోనా జాగ్రత్తలపై కరపత్ర ప్రచారం



దేవరాపల్లి : కరోనా విజ్రంభిస్తున్న సమయంలో మన కుటుంబ సభ్యుల ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరూ స్వీయ నియమాలను పాటించాలని సమరసత సేవా ఫౌండేషన్ మండల ధర్మ ప్రచారక్ కన్వీనర్ జి. రాము అన్నారు. మండలంలోని అన్నీ గ్రామాల్లో కరోనా పై జాగ్రత్తలు తీసుకొందాం- ప్రాణాలు కాపాడుకొందాం అంటూ కరపత్ర ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం చేసే ఒక చిన్న పొరపాటు మనకు, మన కుటంబ సభ్యులకు, సన్నిహితులకు ప్రాణాపాయం కలిగించవద్దని హితవు పలికారు. ఆయన తన టీవీఎస్ వాహనంపై గ్రామాలు తిరిగి ఇంటింటా ప్రచారం చేస్తున్నారు.

## ఓటీపీ ద్వారా రవాణాశాఖలో 18 సేవలు

అనంతగిరి : ఇకపై రవాణా శాఖలో 18 సేవలకు సంబందించి బయోమెట్రిక్ బదులు ఓ. టి. పీ ద్వారా సేవలను అందజేయటం జరుగుతుంధని విశాఖ ఉప రవాణా కమీషనర్ రాజరత్నం శుక్రవారం సాయంత్రం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కరోనా వ్యాప్తిని అరికట్టేందుకు మార్పులు చేసినట్లు వెల్లడించారు. వాహనదారులు వివిధ రకరకాల పనుల కొరకు రవాణాశాఖ కార్యాలయానికివస్తున్నారని, బయోమెట్రిక్ వలన కొన్ని సేవల కొరకు తప్పనిసరి పరిస్థితుల్లో కార్యాలయానికి వస్తున్నారన్నారు.

అయితే, రవాణా శాఖ ఇప్పుడు సాఫ్ట్వేర్ లో కొన్ని మార్పులు చేసి ఓ. టీ. పి ద్వారా18 సేవలను ప్రజలకు అందుబాటులోనికి తీసుకొనిరావడం జరిగిందన్నారు. అందులో బాగంగా వాహనం యొక్క మార్పు, ఎన్.ఓ.సి రసీదు, చిరునామా మార్పు వాహనాల పునర్వ్యవస్థీకరణ,వాహనాల పునరుద్ధరణ, దొంగతనం సమాచారం, వాహనాల ఆపుదల,వాహనాల ఆపుదల ఉపసంహరణ, కొత్త పర్మిట్,పర్మిట్ రెన్యువల్, కొత్త ఆథరైజేషన్ రెన్యువల్, ఆథరైజేషన్ యొక్క రెన్యువల్, పర్మిట్ లో చిరునామా మార్పు,పర్మిట్ లో వాహనం మార్పు,స్వంత రాష్ట్రం లో రికమెండేషన్ లెటర్ ఇచ్చుట,రికమెండేషన్ లెటర్ లో చిరునామా మార్పు, రికమెండీషన్ లెటర్ రెన్యువల్, రికమెండేషన్ లెటర్ బదిలీ, పై సేవలను ఓటిపి ద్వారా పొందవచ్చునన్నారు.

వాహనదారులు ఇంటి వద్ద నుండే www.apitacitizen.epragathi.org లాగిన్ అయ్యి మీ ఆధార్ నెంబరుకు అనుసంధానమైన ఫోను నెంబరుకు వచ్చే ఓ.టి.పి ద్వారా పైన తెలిపిన సేవలను పొందాలని తెలియజేశారు.

## ఉపాధిహామీ పనులను పరిశీలించిన పిన్నంరాజు



అచ్యుతాపురం : మండలంలో మల్లవరం, నరేంద్రపురం గ్రామాలలో జరగుతున్న ఉపాధి హామీ పనులను వైసిపి జిల్లా అధికార ప్రతినిధి పిన్నంరాజు వాసు పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మాస్క్ ధరించి, భౌతిక దూరం పాటిస్తూ పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, ఉపాధికూలీలు పాల్గొన్నారు.

# కోవిడ్-19 టెస్టింగ్ సంఖ్యను రోజుకు 4000 కు పెంచాలి

## రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు




విశాఖపట్నం : కోవిడ్-19 టెస్టింగ్ సంఖ్యను రోజుకు 4000 కు పెంచాలని రాష్ట్ర పర్యాటక శాఖామాత్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు వైద్య అధికారులకు సూచించారు. శుక్రవారం ఉదయం మంత్రి జిల్లాలో కోవిడ్-19, టెస్టింగ్స్, క్వారంటైన్, ఐసోలేషన్, సిబ్బంది తదితర అంశాలపై జిల్లాకలెక్టరు వి.వినయ్ చంద్, జి.వి.యం.సి. కమీషనరు డా. జి.సృజన, జాయింటు కలెక్టరు అరుణ్ బాబు, ఎ.ఎం.సి. ప్రిన్సిపాల్ లతో సర్క్యూట్ హౌస్ లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడతూ కోవిడ్-19 టెస్టింగుకు వచ్చేరోగులకు సేవలు అందించడంలో ఎటువంటి లోటుపాట్లకు తావియ్యరాదన్నారు. మార్చి 2020 నుండి ఇప్పటివరకు కోవిడ్ కేసులు, నిర్వహించిన పరీక్షలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రోజుకు కోవిడ్-19 పరీక్షల కోసం 4 కోట్లరూపాయలు వెచ్చిస్తున్నదని, ప్రైవేటు ల్యాబ్స్ లో కోవిడ్-19 పరీక్షల నిర్వహణపై తగు చర్యలు చేపట్టాలన్నారు. దీనికిగాను ఒక నోడల్ అధికారిని నియమించాలన్నారు. కోవిడ్ పేషెంట్లు మరణించిన సంధర్భాలలో వారి అంత్యక్రియల విషయంలో జాగ్రత్త వహించాలని, పొరపాట్లకు తావియ్యరాదన్నారు. రాబోయె రోజులలో కోవిడ్ కేసులను దృష్టిలో పెట్టుకొని, సిబ్బంది మౌళిక సదుపాయాల ఏర్పాట్లు గావించాలన్నారు. జిల్లా కలెక్టరు వి.వినయ్ చంద్ మాట్లాడుతూ మండల స్థాయిలో క్వారంటైన్ సెంటర్లు ఏర్పాటు చేసి, అక్కడ అదికారులు, సిబ్బంది టీంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. కోవిడ్-19 లక్షణాలు ఉన్నవారికే పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఈ సమావేశంలో చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ, డా.దేవీమాధవి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# కరోనా వ్యాప్తి చెందకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాల్సిందే

**విజయనగరం జిల్లా ఎస్పీ బి.రాజకుమారి, ఐ.పి.ఎస్**




విజయనగరం : విజయనగరం జిల్లాలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ మరియు ఇతర వ్యాపార సంస్థలు, జిల్లా పాలన యంత్రాంగం తీసుకున్న స్వచ్ఛంద లాక్‌డౌన్ శుక్రవారం విజయ వంతంగా అమ లయ్యింది. విజయనగరం జిల్లా ఎస్పీ బి.రాజకుమారి విజయ నగరం పట్టణంలో జూలై 17న పలు ఆర్టీసి కాంప్లెక్సు, బాలాజీ జం॥, న్యూపూర్ణ, మూడు లాంతర్లు, కోట జం॥, కన్యక పరమేశ్వరి కోవెల, నాయుడు ఫంక్షను హాలు, రైల్వే స్టేషను ప్రాంతాలను పర్యటించి, లాక్‌డౌను అమలు తీరును పర్యవేక్షించారు. మద్యం షాపుల వద్ద బారులు తీరిన కొనుగోలు దారులు భౌతిక దూరం పాటించి, క్యూ లైన్లులో నిలుచునే విధంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లాఎస్పీ బి.రాజకుమారి మాట్లాడుతూ - కరోనా వ్యాధి వ్యాప్తి నియం త్రణకు ప్రజలు లాక్‌డౌను చేయాలని స్వచ్ఛందంగా నిర్ణయం తీసుకున్నందున, ప్రజలతో ఎవ్వరూ దురుసుగా ప్రవర్తించవద్దని పోలీసు అధి కారులను, సిబ్బందిని ఆదేశించారు. ప్రజలు కూడా అత్య వసరమైతే తప్పా బయటకు రావద్దని, అనవసరంగా తిరిగి కరోనా వాహకులు కావద్దన్నారు. ద్విచక్ర వాహనాలపై ఒక్కరు కంటే ఎక్కువ మంది తిరగవద్దని, అటువంటి వ్యక్తులు ఎవ్వరైనా కనబడితే వారికి కౌన్సిలింగు నిర్వహించాలని, ద్విచక్ర వాహనంపై ఒక్కరిని మాత్రమే అనుమతించి, మిగిలిన వాహనం దింపించి, పంపేయాలన్నారు. కరోనా తీవ్రత, వ్యాప్తి గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, పబ్లిక్ అడ్రసింగు సిస్టమ్‌తో ప్రచారం చేసేందుకు ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. జాగ్రత్తలు పాటిం చడంలో నిర్లక్ష్యం వలనే ఇతర జిల్లాల్లో కంటే ఎక్కువ స్థాయిలో ప్రస్తుతం కరోనా వ్యాధి వ్యాప్తి జరుగుతున్నదన్న వాస్తవాన్ని ప్రతీ ఒక్కరూ గుర్తించాలన్నారు. ప్రజలు అప్రమత్తం కావాలని, కరోనా నియంత్రణకు మీవంతుగా అత్యవసర పరిస్థితుల్లో మినహా బయటకు రాకుండా పోలీసులకు, పరిపాలనా యంత్రాంగానికి సహకరించాలన్నారు. ఇంటిలో ఉన్నప్పటికి తప్పనిసరిగా మాస్క్ ధరించాలని, ఎవరితోనైనా మాట్లాడినపుడు కనీసం ఆరడుగుల దూరం పాటించాలన్నారు. అంతేకాకుండా, వీలైనన్నిసార్లు చేతులను సబ్బుతోను, నీరు, సబ్బు అందుబాటులో లేనపుడు శానిటైజరుతోను శుభ్రం చేసుకోవా లన్నారు. ప్రజలంతా సహ కరించి, స్వచ్ఛందంగా లాక్‌డౌను నిబంధనలను పాటిస్తే, కరోనాను అదుపు చెయ్యవచ్చునని జిల్లా ఎస్పీ శ్రీమతి బి. రాజ కుమారి అన్నారు.

జిల్లా ఎస్పీ వెంట విజయనగరం 2వ పట్టణ సిఐ డి.శ్రీహరి రాజు, ట్రాఫిక్ సిఐ టి.వి. తిరుపతిరావు, ఎస్ఐలు వాసుదేవ్, హరిబాబు నాయుడు, జియాద్దీన్ మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.


# పాకలపాడులో ఈ-కర్షక్ పంట నమోదు



గొలుగొండ : గొలుగొండ మండలం పాకలపాడు గ్రామ సచివాలయ పరిధిలో ఉన్న రైతుల యొక్క పొలాల్లో మండల వ్యవసాయాధికారి టి.మధుసూధనరావు, గ్రామ రెవెన్యూ అధికారి సిహెచ్.రామకృష్ణ, వ్యవసాయ విస్తరణ అధికారి వివిఎస్.సురేష్‌కృష్ణ, వాలంటీర్లు ఈ కర్షక్ పంట నమోదు చేశారు. గ్రామస్థాయిని వీఆర్వో, విలేజ్ సర్వేయర్, సంబంధిత గ్రామ వ్యవ సాయ సహాయకుడు, గ్రామ హార్టి కల్చర్ అసిస్టెంట్, విలేజ్ సెరికల్చర్ అసిస్టెంట్, విలేజ్ ఫిషరిస్ అసిస్టెంట్ ప్రతీ క్షేత్రాన్ని సర్వే నెంబరు వారిగా సందర్శించి భూ వివరాలు అనగా పట్టాదారు, సాగుదారులు (సిసిఆర్ కార్డ్) నీటిపారుదల వివరాలు, పంట పండించే వివరాలు, జులై 1 2020 నుండి ఖరీప్ రబీ, వేసవి కాలంలో పండించు పంటలను నమోదు చేశారు.

# మురళీనగర్ పరిసర ప్రాంతాలను శుభ్రం చేయించి

# హెల్త్ ఆఫీసర్ కు వినతి పత్రం అందజేసిన సనపల వరప్రసాద్




మాధవధార : విశాఖ ఉత్తర నియోజకవర్గం స్థానిక 50 వ వార్డు మురళినగర్ సెక్టార్-8లో స్కేటింగ్ పార్క్ నకు ఇరువైపులా ఉన్న ప్రాంతంలో ఇటీవలే సంభవించినటువంటి కరోనా పాజిటివ్ కేసు నమోదు కావడం వల్ల ఆ ప్రాంతము పరిసర ప్రాంతాలు శుభ్రత లేనందున స్థానిక అపార్ట్మెంట్ వాసులు 50 వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి లిసనపల. వరప్రసాద్‌లి ను సంప్రదించగా వెంటనే అతను స్థానిక మున్సిపల్ సిబ్బందితో మాట్లాడి దగ్గర ఉండి లిస్కేటింగ్ పార్కు పరిసర ప్రాంతాలను శుభ్రపరిచి,కాలువలు శు భ్రపరిచి,బ్లీచింగ్ పౌడర్ జల్లించి, సోడియం హైపోక్లోరైడ్ ద్రావణంతో పిచికారిలి చేయించారు. అదే క్రమంలో ప్రస్తుతం వర్షాకాలం దృశ్య వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో లి50 వ వార్డులో ఎక్కువగా రోడ్లకు ఇరువైపులా పిచ్చి మొక్కలు, గడ్డి పెరిగిపోతుండడంతోలి వాటి వల్ల దోమలు పెరిగి అనేక రకమైన సీజనల్ వ్యాధులు సంభవిస్తున్నాయని కావున వెంటనే బాబ్ కట్ మిషన్ తో 50వ వార్డులో రోడ్డుకు ఇరువైపులా ఉండే ప్రదేశాన్ని శుభ్రం చేయించాలని లి50 వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి సనపల.వరప్రసాద్ స్థానిక హెల్త్ ఆఫీసర్ రాజేష్ కు వినతి పత్రం అందజేశారు.లి ఈ సందర్భంగా అతను సానుకూలంగా స్పందించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ఎన్ బోస్ నేషనల్ సెంటర్ ఫర్ బేసిక్ సైన్సెస్ అభివృద్ధి చేసిన

# రెండు కోవిడ్-19 టెక్నాలజీలను బదిలీ చేసిన ఎన్ఆర్డిసి

న్యూ ఢిల్లీ : కేంద్ర శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖ, డిఎస్ఐఆర్ ఎంటర్ప్రైజ్ అయిన నేషనల్ రీసెర్చ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎన్ఆర్డిసి) అభివృద్ధి చేసిన రెండు కోవిడ్-19 నియంత్రణ సాంకేతిక పరిజ్ఞానాన్ని బదిలీ చేయడానికి మెసెర్స్ పాల్మెచ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ కోల్‌కతాతో ఒప్పందం కుదుర్చుకుంది. బోస్ నేషనల్ సెంటర్ ఫర్ బేసిక్ సైన్సెస్ (ఎస్ఎన్బిఎన్సిబిఎస్), కోల్‌కతా, భారత ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగంలో అటానమస్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్.

**ఎస్ఎన్బిఎన్సిబిఎస్ అభివృద్ధి చేసి, ఎన్ఆర్డిసి కి బదిలీ చేసిన రెండు టెక్నాలజీలు:**

సౌకర్యవంతమైన, పరిశుభ్రమైన శ్వాస కోసం జతచేసిన ఉచ్ఛ్వాస వాల్వ్, సస్పెండ్డ్ పార్టికల్ మేటర్ ఫిల్టర్‌తో యాక్టివ్ రెస్పిరేటర్

డిస్పెన్సింగ్ యాంటీమైక్రోబయల్ లేయర్‌తో దీర్ఘకాలం ఉండే నానో-శానిటైజర్.

యాక్టివ్ రెస్పిరేటర్ మాస్క్- కార్బన్ డయాక్సైడ్ పునఃశ్వాస, తేమ ఉచ్ఛ్వాస, ముసుగు లోపల ఉక్కబోత, వేడి వాతావరణం వంటి సమస్యలకు ఒక వినూత్న పరిష్కారం. ఇది ఫేస్ మాస్క్ ఉన్న వ్యక్తి మాట్లాడే మాటలో కూడా స్పష్టతను మెరుగుపరుస్తుంది. ధరించేవారిని గాలిలో కలుషితాలకు గురికాకుండా కాపాడటానికి సౌకర్యవంతమైన, పరిశుభ్రమైన శ్వాసను ఇస్తుంది.తరచూ సాధారణ శానిటైజర్ల వాడకం వల్ల చర్మం నిర్జలీకరణం వంటి సమస్యలు, రక్షణాత్మక పాత్ర లేకుండా సాధారణ శానిటైజర్ల తక్షణ యాంటీమైక్రోబయాల్ చర్య స్వభావం వల్ల కలిగే సమస్యలకు దీర్ఘకాలిక నానో-శానిటైజర్ ఆవిష్కరణ ఒక పరిష్కారం. ఈ వినూత్న శానిటైజర్ సాంకేతికత ఎక్కువ కాలం సౌకర్యవంతమైన, పరిశుభ్రమైన చేతి శానిటైజేషన్ కి హామీ ఇస్తుంది.ఈ ఒప్పందంపై ఎన్ఆర్‌డిసి సిఎమ్‌డి డాక్టర్ హెచ్ పురుషోత్తం, మెసెర్స్ పాల్‌మెక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ శ్రీ శాంతి రంజన్ పాల్ ఆన్‌లైన్‌లో కేంద్ర ప్రభుత్వ డిఎస్‌టి కార్యదర్శి ప్రొఫెసర్ అశుతోష్ శర్మ మరియు డైరెక్టర్ డాక్టర్ సమిత్ కుమార్ రే సమక్షంలో సంతకం చేశారు. ఎస్.ఎన్ బోస్ నేషనల్ సెంటర్ ఫర్ బేసిక్ సైన్సెస్, సైంటిస్ట్ ప్రొఫెసర్ సమీర్ కుమార్ పాల్, రిజిస్ట్రార్ ఎంఎస్ షోహిని మజుందర్, టెక్నికల్ రీసెర్చ్ సెంటర్ (టిఆర్సి) నోడల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.ఎన్. బోస్ నేషనల్ సెంటర్ ఫర్ బేసిక్ సైన్సెస్, ప్రియాంకన్ ఎస్. శర్మ, పాల్మెచ్ కంపెనీకి చెందిన సోమావో గుప్తా, ఎన్ఆర్‌డిసి సీనియర్ అధికారులు పాల్గొన్నారు. ఈ వినూత్న ఉత్పత్తుల వాడకం వినియోగదారులకు మార్కెట్లో అందుబాటులో ఉన్న మాస్కులు, శానిటైజర్‌లతో ఉన్న సమస్యలను అధిగమించడానికి సహాయపడుతుంది. డిఎస్టి కార్యదర్శి ప్రొఫెసర్ అశుతోష్ శర్మ, సమాజానికి ప్రయోజనం చేకూర్చడానికి సైన్స్ అండ్ టెక్నాలజీలో ఇటువంటి ఆవిష్కరణలు తీసుకువచ్చినందుకు వాటాదారులను అభినందించారు.

# అస్తవ్యస్తంగా కొండగోకిరిలో సిసి రోడ్డు


అధ్వాన్నంగా ఉన్న రోడ్డు

కొయ్యూరు : కొండగోకిరి గ్రామ సిసి రోడ్డు అస్తవ్యస్తంగా మారింది. 2017లో పూర్తి కేంద్ర ప్రభుత్వ నిధులతో మంజూరైన సిసి రోడ్డుకి 500 బస్తాల సిమెంట్ కూడా మంజూరు అయింది. కానీ ఇప్పటి వరకు సిసి రోడ్డు పని మొదలుపెట్టలేదు. 500 బస్తాల సిమెంట్ ప్రస్తుతం రాయిగా మారిపోయి ఎందుకు పనికి రాకుండా పోయింది. దీనిపై కొండగోకిరి గ్రామాన్ని దత్తత తీసుకున్న మఠం మురళీకృష్ణ అనేక సార్లు ఎంపిడిఒకు, పంచాయతీ సెక్రటరీ, జెసికి అనేక సార్లు మొరపెట్టుకున్న నిర్లక్ష్యం కారణంగా 15లక్షల విలువైన సిమెంట్ వృధా అయింది. రోడ్డు పూర్తి కాకపోవడం వల్ల నీరు నిల్వ ఉండిపోయి దోమలు పెరిగిపోయాయి. ఎప్పుడు ఏ వ్యాధులు వస్తాయోనని భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సిసి రోడ్లు వేయాలని మురళీకృష్ణ ఐటిడిఎ పిఒకు విజ్ఞప్తి చేశారు.

# జూలై 20 నుండి ఆగష్టు 7 వరకు పంట సాగు హక్కు పత్రాల జారీ కై ప్రత్యేక డ్రైవ్

## ఆర్‌బికే ల ద్వారా పంట సాగు హక్కు పత్రాల జారీకి సంబంధిత శాఖలతో సమన్వయం : జెసి జి.లక్ష్మీశ



కాకినాడ : జిల్లాలో జూలై 20 నుండి ఆగష్టు 7 వరకు పంట సాగు హక్కు పత్రాల జారీ కై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. జాయింట్ కలక్టర్ తన కార్యాలయం నుండి వ్యవసాయం, రెవెన్యూ, పశుసంవర్ధక, మత్స్య, బ్యాంకింగ్ సంబంధిత శాఖ అధికారులతో పంటసాగు హక్కు పత్రం పై జూమ్ యాప్ ద్వారా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ జిల్లాలో కౌలు రైతులకు భరోసా కల్పించే దిశగా వ్యవసాయం వాటి అనుబంధ రంగాలు, రెవెన్యూ, బ్యాంకర్లతో సమన్వయం చేస్తూ పంటసాగు పత్రాలను జారీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి రైతు భరోసా కేంద్రంలో ఒక షెడ్యూల్ ప్రకారం ఈ సదస్సు మధ్యాహ్నం సమయంలో ఏర్పాటు చేస్తారన్నారు. ఈ సదస్సుల్లో వ్యవసాయ సిబ్బందితో పాటు పశుసంవర్ధక శాఖ, మత్స్య, రెవెన్యూ, బ్యాంకు అధికారులు పాల్గొంటారన్నారు. పశుసంవర్ధక, మత్స్య శాఖాధికారులు రైతులకు కిసాన్ క్రెడెడ్ కార్డులు ఈ సదస్సులో ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇప్పటికే జిల్లాలో 52వేల 537 కౌలు రైతు కార్డులను ఇవ్వడం జరిగిందన్నారు. కౌలు దారులకు కార్డులు ఇవ్వడంతో పాటు రుణసదుపాయం కల్పించాలన్నారు. ప్రస్తుతం జిల్లాలో 15వేల 569మంది కౌలు రైతులకు 59.86కోట్ల రూ.లు పంట రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు.పంట సాగుదారు-పత్రం పొందేందుకు జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున అవగాహన సదస్సులు నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు జాయింట్ కలక్టర్ (రెవెన్యూ) జి.లక్ష్మీశ తెలిపారు. కౌలు రైతులకు సాగు దారు హక్కు పత్రం అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినందున తదనుగుణంగా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సాగుదారుహక్కు పత్రం పొందడానికి భూ-యజమాని, సాగుదారు, స్థానిక విఆర్ఓలు సంతకాలు చేస్తే సరిపోతుందన్నారు. ధరఖాస్తు చేసు కొన్న 3రోజులలో ఈ పత్రం పొందవచ్చన్నారు. భూయజమాని, రైతు విదేశాలలో గాని, ఇతర రాష్ట్రంలో వుంటే ఎలక్ట్రానిక్ పద్ధతిలో విఆర్ ఓ ద్వారా పొందవచ్చునన్నారు.ఈ పత్రాన్ని 3 నుండి 11 నెలల కాల పరిమితిలో రెవెన్యూవల్ చేసుకొనే సదుపాయం వుందన్నారు. సాగుదారు హక్కు పత్రం 11 నెలల పాటు పని చేస్తుందన్నారు. సాగుదారులు పంటరుణాలు, ప్రభుత్వం అందించే ఉచిత పంటల భీమా, ఇన్ పుట్ సబ్సిడీ, ఇతర రాయిలతో పాటు పంట నష్టము, ప్రకృతి వైపరీత్యాలు సంబంవించినప్పుడు రాయితీలు పొందుటకు సాగుదారు హక్కు పత్రం ఉపయోగపడుతున్నాయి.అసలు భూమిలేని కౌలు రైతులు, ఎస్.సి, ఎస్.టి, బిసి, మైనారిటీ కులాలకు చెందిన వారైతే తమ పేర్లను వైఎస్ఆర్ రైతుభరోసా పోల్డర్ లో ప్రతి సంవత్సరం జూలై నెలాఖరువు లోపు నమోదు చేసుకొంటే రైతు భరోసా సొమ్ము జమ అవుతుందన్నారు. ఈ పత్రం ఇవ్వడం ద్వారా భూయాజమానికి ఎటువంటి నష్టం ఉండదని, పైగా భూయాజమానితో పాటు కౌలు రైతులకు వైఎస్ఆర్ రైతు భరోసా సొమ్ము వస్తుందన్నారు.పంట సాగుదారు హక్కు పత్రం పైన భూయాజమాని సంతకం చేయడం ద్వారా కౌలుదారునికి పంటసాగుదారు హక్కు చట్టం 2019 సెక్షన్ 5(బి) ప్రకారం కాల వ్యవధిలో పండిన పంట పై మాత్రమే హక్కు కల్పించడం జరుగుతుందనీ భూమి యొక్క యాజమాన్యపు హక్కు ఎటువంటి భంగం కలగదన్నారు.ఈ పత్రం ఆధారంగా రెవెన్యూ అధికారి భూయాజమాని భూమిని బదలాయించే అవకాశం లేదని, ఈ ఒప్పందం రెవెన్యూ రికార్డులలో నమోదు కాబడదన్నారు.ఈ పత్రంపై ప్రభుత్వరంగం బ్యాంకులు ఇతర ఆర్థిక సంస్థల ద్వారా సాగుదారు పొందన భూమి నిర్ణిత సమయంలో తిరిగి చెల్లించనీ ఎడల భూయాజమాని ఆ సొమ్ము పై ఎటువంటి భాద్యత వుండదని, పంట ఋణం యొక్క పూర్తి భాద్యత సాగుదారుడుదే అన్నారు. ఒక వేళ భూమికి నష్టము కలిగించే విధంగా ఏమైన చర్యలు చేపడితే భూయాజమానితో కుదిరిన ఒప్పందం రద్దు చేసుకోవచ్చన్నారు. సాగుదారుహక్కు పత్రం పొందిన రైతు తిరిగి వేరే రైతుకు సాగుకు ఇచ్చే వీలు పడదన్నారు.

# ఓఎల్ఎక్స్ ఆన్‌లైను కొనుగోళ్ళుతో మోసపోవద్దు

**- విజయనగరం జిల్లా ఎస్పీ బి.రాజకుమారి, ఐ.పి.ఎస్.**



విజయనగరం : ఇటీవల ఆన్‌లైను కొనుగోళ్ళుతో మోసాలు జరుగుతున్నట్లుగా తమ దృష్టికి వచ్చినట్లుగా విజయనగరం జిల్లా ఎస్పీ బి. రాజకుమారి, ఐపిఎస్ శుక్రవారం తెలిపారు. పాత వస్తువు లను ఆన్‌లైనులో క్రయ, విక్రయాలు చేసేందుకు నిర్వహిస్తున్న ఓ.ఎల్.ఎక్స్. వేదికగా ఈ మోసాలు జరుగు తున్నా యన్నారు. ప్రజల ఆసక్తి, అభిరుచికి అనుగుణంగా వస్తువుల ఫోటోలు ఓఎల్ఎక్స్.లో పెట్టి విక్రయాలు సాగిస్తున్నారన్నారు. తాము భారత రక్షణ దళంలైన ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్సుల్లో పని చేస్తున్నామని, వారి గుర్తింపుకార్డులను, వస్తువుల వివరాలను, ఫోటోలను ఓ.ఎల్.ఎక్స్.లో పెట్టి, తమకు అర్ధాంతరంగా వేరే చోటుకి బదిలీ అయిపోయినదని, వీటిని అంత దూరం తీసుకొని వెళ్ళే పరిస్థితి లేనందున, వాటిని తక్కువ ధరకే విక్రయించాలని అనుకుంటు న్నామని, ఆసక్తి కలిగిన వారు తమ ఫోను నంబరును సంప్రదించ వచ్చునని కోరుతారన్నారు. ఈ తరహా ప్రకటనలను ఫేస్ బుక్, వెబ్‌సైట్స్‌లో పెట్టి, మోసాలకు పాల్పడతారన్నారు. ఇటువంటి ప్రకటన చూసిన వ్యక్తులు తక్కువ ధరకే విలువైన వస్తువులు వస్తాయన్న ఆశతో, వారిని సంప్రదిస్తారని, వారితో మాట్లాడిన తరువాత, వస్తువులు నచ్చినట్లయితే, వాటి విలువలో సగం డబ్బులను తమకు పే.టి.ఎం.లేదా ఆన్‌లైను ట్రాన్స్‌ఫర్ చేయాలని కోరతారన్నారు. డబ్బులు తమకు ముట్టిన తరువాత వస్తువులను పార్సిల్లో పంపుతామని నమ్మించి, మోసగిస్తారన్నారు. వస్తువులను చూడకుండా కేవలం ఫోటోలు చూసి, ఉన్నాయో, లేవో తెలి యని వస్తువులను కొనుగోలు చేసేం దుకు ఆసక్తి కనబర్చి మోస పోవద్దన్నారు. మనకు పరి చయం లేని వ్యక్తులతో ఆన్‌లైనులో నగదు బదిలీలు చేయడం మంచిది కాదని ప్రజలను జిల్లా ఎస్పీ హెచ్చరిం చారు. ఈ తరహా నేరాలు ఇప్పటికే జిల్లాలో మూడు చోట్ల జరిగాయని, వాటిపై కేసులు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. కావున, ప్రజల అప్రమత్తంగా వ్యవహరిం చాలన్నారు. మోసగించే వ్యక్తి మాట్లాడే మాటలు, లాంగ్వేజ్ బట్టి సదరు వ్యక్తి ఎక్కడివాడో అంచనా వేయాలని, వారు చెప్పే విషయాలు వాస్తవాలో, కావో గ్రహించాలన్నారు. ఇటువంటి మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వారి ఉచ్చులోపడి విలువైన వస్తువులు, నగదును పోగొట్టుకోవద్దని జిల్లా ఎస్పీ బి.రాజకుమారి కోరారు.

# కోవిడ్ కట్టడికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటుంది

## రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



విశాఖపట్నం : కోవిడ్ కట్టడికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నదని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ అతిథిగృహంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కోవిడ్ నియంత్రణ కుల చేపడుతున్న చర్యల పై సంబంధిత అధికారులతో జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో కేసులు ఎక్కువగా పెరిగే అవకాశం ఉన్నందున అధిక సంఖ్యలో కరోనా పరీక్షలు నిర్వహించాలని సూచించామన్నారు. క్వారంటయిన్ కేంద్రాలు మరియూ కోవిడ్ కేర్ ఆసుపత్రులలో మౌలిక వసతుల కల్పన, మంచి నాణ్యమైన భోజనం, త్రాగునీటి సౌకర్యం, మెరుగైన పారిశుధ్యం కల్పించాలని ఆదేశించడం జరిగిందన్నారు. అన్ని కంటైన్మెంట్ జోన్ లలో లాక్ డౌన్ నిబంధనలు కఠినంగా అమలుపరచేవిధంగాసూచించామన్నారు.

మంత్రి మాట్లాడుతూ విశాఖ జిల్లాలో ఇప్పటికీ 2530 పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయని, 1521 మంది డిశ్చార్జ్ అయ్యారనీ ,ప్రస్తుతం 963 ఆక్టివ్ కేసులు కోవిడ్ కేర్ సెంటర్లు, నగరంలో గల వివిధ నోటిఫైడ్ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారనీ, 46 కేసులు మృతి చెందారన్నారు. వెరీ యాక్టివ్ క్లస్టర్స్ 129 , యాక్టివ్ క్లస్టర్స్ 212, డార్మెంట్ 217 , డీనోటిఫైడ్ 39 ఉన్నాయన్నారు.బెడ్స్ 2,274, వెంటిలేటర్లు 54 ఉన్నాయన్నారు.మూడు శాంపిల్ కలెక్షన్ సెంటర్లులచెస్ట్, ఏ ఎం సీ లలో ఉన్నాయని, రోజుకి సుమారు మూడు వేల మందికి టెస్ట్ చే స్తున్నారనీ వీటి సామర్ధ్యం నాలుగు వేలకు పెంచాలని కలెక్టర్ కు సూచించడం జరిగిందన్నారు.అన్ని కోవిడ్ కేర్ ఆసుపత్రులలో డాక్టర్స్, నర్సులు, ఫార్మ సిస్టు, తదితర సిబ్బంది రెండు వేల మంది వరకూ నిరంతరం పనిచేస్తున్నారన్నారు. జిల్లా లో ఇప్పటివరకూ లక్ష మంది వరకూ ఉచితంగా టెస్ట్ లు చేశారన్నారు. పేషంట్స్ ఇబ్బందులకు గురి కాకుండా కోవిద్ కేర్ సెంటర్లు, క్వారంటైన్ సెంటర్లకు జాయింట్ కలెక్టర్లు ఇద్దరు నిరంతర పర్యవేక్షణ చేస్తున్నారన్నారు. జీవీఎంసీ పరిధిలో కంటన్మెంట్ జోన్స్ లో నిరంతర శానిటేషన్ అమలు జరుగతున్నదన్నారు. నగరంలో కొంతమంది వ్యాపారస్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి లాక్ డౌన్ పాటిస్తామనితెలియజేశారన్నారు.

జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్ మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ కంటెంట్మెంట్ జోన్లలో లాక్ డౌన్ ను పటిష్టంగా అమలు చేస్తున్నామన్నారు. పట్టణ ప్రాంతాలతో పాటు,గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాలలో కూడా కేసులు వస్తున్న నేపథ్యంలో అన్ని నియోజకవర్గాల పరిధిలో డి సెంట్రలైజ్డ్ కోవి డ్ కేర్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. గ్రామ,వార్డు సచివాలయాలను ఒక కేంద్రంగా ఏర్పాటు చేస్తున్నామని అక్కడ ట్రూనాట్ పరీక్షల ను చేస్తారన్నారు. ఐసీఎంఆర్ మార్గదర్శకాల ప్రకారం కోవి డ్ అనుమానిత లక్షణాలు ఉన్న వారికి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కంటెన్మెంట్ జోన్లలో ఫీవర్ క్లినిక్స్ ను పెట్టనున్నామన్నారు. పాడేరు, నర్సీపట్నం, అనకాపల్లి, పాయకరావుపట, ఈ.ఎన్.టీ. ఆసుపత్రులలో సంజీవని మొబైల్ల బస్సుల ద్వారా టెస్ట్ లను నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఈ సమావేశంలో శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ, జీవీఎంసీ కమిషనర్ శ్రీమతి జి.సృజన, జాయింట్ కలెక్టర్ అరుణ్ బాబు, ఏఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ తిరుపతి రావు తదితరులు హాజరయ్యారు.

భారతీయ సంస్కృతి సంప్రదాయాల్ని

# భావితరాలకు అందించాలి

## అప్పన్న గోశాల ను సందర్శించిన మంత్రి అవంతీ



సింహాచలం : శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి వారి కృష్ణాపురం గోశాలను మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాస్ శుక్రవారం సందర్శించారు ఈ సందర్భంగా ఇటీవల ఉద్యోగుల తొలగింపు గోవుల సంరక్షణ మొదలగు విషయాలను ఆలయ ఈ ఓ డీ బ్రమరాంబ ను అడిగి తెలుసుకుని గోవులకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బంది తలెత్తకుండా చూడాలని ఆదేశించారు

అనంతరం మీడియా తో మాట్లాడుతూ నేను గత పాతకేళ్ళుగా అప్పన్న భక్తుడిని అని దేముడు ముందు అందరం సమానమని మన భారతీయ సంస్కృతి సంప్రదాయాల్ని ఎంతో గొప్పవని కొన్ని వేల సంవత్సరాల గా మనల్ని మన సంప్రదాయాలని ఎందరో నాశనం చేయాలని చూసారని అది కుదరదు మన ది ఎందరో దేవతలు కొలువై ఉన్న దేవభూమని మన హిందువులకు గోవు ఎంతో ప్రత్యేమైనది అని

గోమూత్రం గోవుపాలలో ఎన్నో ఔషధ గుణాలున్నాయని అటువంటి గోవులకు యే లోటు రానివ్వమని ఈ విషయమై సీ ఎం గారికి చర్చించిన వెంటనే దేవాదాయ శాఖ మంత్రి కమిషనర కి ఆదేశాలు ఇచ్చారని కనుక గోశాల కు యెటువంటి ఇబ్బంది రాకుండా చూస్తామని

వైసీపీ ప్రభుత్వం సీ ఎం జగన్ గారు అన్ని మతాలకు సంప్రదాయాలకు విలువ ఇస్తారని తెలిపారు ఈ సందర్భంగా గోవులకు గడ్డి తినిపించారు ఈ కార్యక్రమంలో 98 వ వార్డ్ వైసీపీ నాయకులు ఎర్ర వరంబాబు కొలుసు ఈశ్వర్ రావు గంట్ల కిరణ్ లంక సత్తిబాబు దాసరి కనక రాజు తదితరులు పాల్గొన్నారు



## కోవిడ్ 19 నివారణకు ఖజానా జ్యువెలరీ 4 కోట్ల రూ. విరాళం



అమరావతి: కోవిడ్-19 నివారణలో భాగంగా సహాయ చర్యల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి ఖజానా జ్యూయలరీ ప్రైవేట్‌లిమిటెడ్ తరపున 4 కోట్ల రూపాయలు విరాళం. విరాళానికి సంబంధించిన చెక్కును క్యాంపు కార్యాలయంలో సీఎం వైయస్. జగన్మోహన్ రెడ్డి కు అందజేసిన ఖజానా జ్యూయలరీ ప్రైవేట్ లిమిటెడ్ ఛైర్మన్ కిషోర్ జైన్, డైరెక్టర్ అంకిత్ జైన్.

మీ డ్రామాలు చూసి ఊసరవెల్లులు

# సిగ్గుపడుతున్నాయి

## వైఎస్సార్‌సీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి



అమరావతి: టీడీపీ ఎంపీల ఢిల్లీ పర్యటనపై వైఎస్సార్‌సీపీ రాజ్యసభ సభ్యుడు విజయ సాయిరెడ్డి ఫైర్ అయ్యారు. ఈ మేరకు తన ట్విటర్ ఖాతాలో.. 'రాష్ట్రపతికి కంప్లైంట్ల పేరుతో పచ్చ బ్యాచ్ ఢిల్లీలో కొత్త డ్రామాలు మొదలెట్టారు. నేరం చేసిన వారిపై కేసు పెడితే ప్రజాస్వామ్యం ఖూనీ చేసినట్లు, అవినీతిపరులను అరెస్ట్ చేస్తే రాజ్యాంగం విఫలం అయినట్లు, శాంతి భద్రతలు క్షిణించినట్లు అంట. మీ డ్రామాలు చూసి ఊసరవెల్లులు సిగ్గుపడుతున్నాయి' అంటూ విమర్శనాస్త్రాలు సంధించారు.

టీడీపీ హయాంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సైకిళ్లను అందజేయాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన బడికొస్తా పథకంలో కోట్ల రూపాయల అవినీతి జరిగినట్లు తెలుస్తోంది. దీనిపై విజయసాయి రెడ్డి ట్వీట్ చేస్తూ.. 'బడికొస్తా పథకం పేరుతో లక్షా 82 వేల సైకిళ్లు బాలికలకు పంపిణీ చేసారట. ఎందరికి అందాయో, ఇచ్చినట్టు రికార్డుల్లో రాసారో దర్యాప్తులో వెల్లడవుతుంది. 30-40 ఏళ్ల కిందటి సైకిళ్లు ఇప్పటికీ రోడ్లపైన కనిపిస్తాయి. మూడేళ్లలోనే అమ్మాయిల సైకిళ్ల గంటలు ఎందుకు మూగబోయాయో శీను మాయ తెలియాల్సి ఉంది' అని మరో ట్వీట్‌లో పేర్కొన్నారు.

## కోర్టు నిర్ణయాలను గవర్నర్ గౌరవించాలి

అమరావతి: రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా నిమ్మగడ్డ రమేశ్‌ను పునర్నియమించడం తప్ప ప్రత్యామ్నాయం లేదని తెదేపా సీనియర్ నేత యనమల రామకృష్ణుడు అన్నారు. హైకోర్టు తీర్పును సుప్రీం కోర్టు కూడా సమర్థించిందని గుర్తు చేశారు.అంతేకాకుండా న్యాయస్థానం నిర్ణయాలను గవర్నర్ గౌరవించాలన్నారు. తనను ఎస్ఈసీగా పునర్నియమించాలంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పు లేఖను జతచేస్తూ.. నిమ్మగడ్డ రేపు గవర్నర్‌కు వినతిపత్రం సమర్పించనున్న విషయం తెలిసిందే.

## అభివృద్ధి పనులు, సమస్యలు పై ఎంపీ విజయసాయిరెడ్డికి నివేదికను అందజేసిన కె.కె. రాజు



విశాఖ సిటీ: ఉత్తర నియోజికవర్గంకు సంబంధించిన పలు అభివృద్ధి పనులు మరియు సమస్య లు పై విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు ఒక నివేదికను తయారుచేసి రాజ్యసభ సభ్యులు వి. విజయసాయిరెడ్డికి శుక్రవారం అందజేసినట్లు. కె కె రాజు ఒక ప్రకటనలో తెలియజేసారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ విశాఖ నియోజకవర్గ లో పలు అభివృద్ధి పనులు , సమస్యలు పై నివేదికను ఎంపీ విజయసాయిరెడ్డికి ఇవ్వటం జరిగిందని ముఖ్యంగా నియోజకవర్గ పరిధిలో చేపట్టవలిసిన అభివృద్ధి పనులు, పెండింగులో ఉన్న పనులు, పోర్ట్ హైస్కూలు యధాతథంగా కొనసాగింపు కోసం, కమ్యూనిటీ భవనాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ ఏర్పాటు అలాగే ఇప్పటికే పూర్తయి ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నవి, ఇంకా పనులు చేయవలసినవి పనులు ప్రారంభో త్సవాలు గురించి, ఒక నివేదికను నివేదికను అందజేసినట్లు ఆయన తెలియ జేసారు. ఉత్తరనియోజకవర్గ కార్యాలయంలో అటెండర్ కు కరోన పాజిటివ్ రావటంతో గత మూడు రోజులుగా హోమ్ క్వారంటీన్ లో ఉన్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలియజేసారు.

శ్రీకాకుళం జిల్లా అభివృద్ధిలో

# వైయస్ జగన్ మార్క్

## క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్ ను కలిసిన దువ్వాడ శ్రీనివాస్ దంపతులు



అమరావతి : వెనుకబడిన శ్రీకాకుళం జిల్లాను ప్రగతిపథంలో నడిపేందుకు ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న కృషికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు శ్రీకాకుళం జిల్లా వైఎస్సార్సీపీ ఇన్చార్జ్ దువ్వాడ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలియజేశారు. శుక్రవారం ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి క్యాంపు కార్యాలయానికి చేరుకున్న దువ్వాడ శ్రీనివాస్, వాణి శ్రీనివాస్ దంపతులు జగన్మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలుసుకొని, జిల్లాలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. తాను దైవ సమానంగా భావించే సీఎం జగన్ మోహన్ రెడ్డిని కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందని దువ్వాడ శ్రీనివాస్ పేర్కొన్నారు.

శ్రీకాకుళం జిల్లా ఏర్పడిన తర్వాత ఇంతవరకు ఏ ముఖ్యమంత్రి చేయలేనటువంటి ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు సాహసోపేతంగా జిల్లాలో అమలు పరుస్తూ శ్రీకాకుళం జిల్లా అపద్బాంధవుడిగా వైయస్ జగన్ జిల్లా వాసులను ఆదుకున్నారని తెలియ జేశారు. సీఎం జగన్ మోహన్ రెడ్డిని కలుసుకున్న దువ్వాడ శ్రీనివాస్ పరిపరి విధాలుగా తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# మనో ధైర్యాన్ని మించిన మందు లేదు..

- వైరస్ ను జయించి తిరిగి ప్రజా సేవలో చేరుతున్న పోలీస్ సిబ్బందికి స్వాగతం
- డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గౌతం సవాంగ్



అమరావతి : గత కొన్ని నెలలుగా కోవిడ్-19 వ్యాప్తి నుండి ప్రజల ప్రాణాలను కాపాడేందుకు శక్తి వంచన లేకుండా విధులు నిర్వహిస్తున్న క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా కొంత మంది పోలీస్ సిబ్బంది కరోనా వైరస్ (కోవిడ్ - 19) భారీన పడి, చికిత్స అనంతరం సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి విధులో చేరడం ఎంతో అభినందనీయం అన్నారు.

తాజాగా కొవిడ్ మహమ్మరి పై యుద్ధంలో విజయం సాధించిన దిశ స్పెషల్ ఆఫీసర్, బేటాలియన్స్ ఎస్.పి దీపికా పాటిల్ %ు% డిసిపి విక్రాంత్ పాటిల్ దంపతులను డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గౌతం సవాంగ్ స్వాగతం పలికారు. డిజిపి గౌతమ్ సవాంగ్ మాట్లాడుతూ పోలీసు శాఖ లో విధులు నిర్వర్తిస్తూ కరోనా వైరస్ బారిన పడి సరైన సమయంలో గుర్తించి వైద్య చికిత్స పొంది ఆరోగ్యవంతులుగా సిబ్బంది తిరిగి రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. వైరస్ ను జయించిన పోలీస్ సిబ్బంది ఇతరులకు కూడా స్ఫూర్తిదాయకంగా నిలవాలని , కోవిడ్ బాధితులలో మానసిక స్థైర్యం నింపాలని సూచించారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com